

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 201 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 13 నవంబర్ 2024 | వెల : 4/-

## రాష్ట్రంలో కొత్తగా 4 డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్

- ఆరోగ్యశాఖ దామోదర రాజనర్సింహా
- నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారు చేసే, అమ్మేవారిపై కఠిన చర్యలు
- ఫార్మా ఇండస్ట్రీస్, డ్రగ్ మ్యానుఫాక్చరింగ్ యూనిట్స్, మెడికల్ హాల్స్, ఫార్మసీలలో మరింత విస్తృతంగా తనిఖీలు చేయాలి
- ఫార్మా సంస్థలు ఉన్న చోట అదనంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను నియమించాలి



హైదరాబాద్

నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారు చేసే ముఠా ఆటకట్టిం చేందుకు తెలంగాణ ఆరోగ్య శాఖ సిద్ధమైంది. వాటిని అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) అధికారులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఆదేశించారు. ఫార్మా ఇండస్ట్రీస్, డ్రగ్ మ్యానుఫాక్చరింగ్ యూనిట్స్, - మిగతా3లో

## తెలంగాణ సీఎం వచ్చి అబద్ధాలు చెప్పాడు

- మహారాష్ట్రలో కిషన్ రెడ్డి ఆగ్రహం
- కాంగ్రెస్ చేసిన మోసాలు చెప్పేందుకే తాను వచ్చానన్న కిషన్ రెడ్డి
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలు కాంగ్రెస్ అమలు చేయలేదన్న కేంద్రమంత్రి
- మహారాష్ట్ర ప్రజలను కూడా మభ్యపెట్టాలనుకుంటున్నారని విమర్శ



# పల్లెల్లో స్థానిక సందడి

- సంక్రాంతిలోపు గ్రామాల్లో కొత్త పాలకులు!
- మంత్రి పొంగులేటి ప్రకటనతో ప్రజల్లోకి ఆశావహులు
- రిజర్వేషన్లపై ఉత్కంఠ
- బలమైన అభ్యర్థులను బరిలో దింపేందుకు పార్టీల వ్యూహాలు
- వార్డులు, పంచాయతీల వారీగా ఓటరు జాబితా ఇప్పటికే విడుదల
- సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే ఆశావాహులు ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం



హైదరాబాద్

స్థానికసంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల అయినా పోటీలో ఉండేలా ఆశావాహు లు సన్నద్ధమవుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కసరత్తులో భాగంగా వార్డులు, పంచాయతీల వారీగా ఓటరు జాబితా ఇప్పటికే విడుదల కావడంతో ఒక్కసారిగా పల్లెల్లో ఎన్ని కల వాతావరణం వేడెక్కింది. ఓటరు జాబితా పట్టుకుని ఆశా వాహ నేతలు సామాజికవర్గాల వారీగా లెక్కలు వేసుకుంటు న్నారు. రిజర్వేషన్లు ఖరారు అయిన తరువాత అందుకు అనుగుణంగా ఆయా పంచాయతీలు, - మిగతా3లో

## కాంగ్రెస్ ఎప్పటికీ ఆ తరగతులను ఎదగనీయదు




- ఇండియాను పరిపాలించడానికి తాము పుట్టినట్టు ఆ రాజకుటుంబం అనుకుంటుంది
- దళితులు, వెనుకబడిన తరగుతులు, ఆదివాసీలు ఎదగకుండా చేసింది
- మహారాష్ట్ర అభివృద్ధికి బీజేపీ భరోసా ఇస్తుంది
- ఒకటిగా ఉంటేనే సురక్షితంగా ఉంటాం

## రేవంత్ నిన్ను వదలను

- ఢిల్లీలో కేటీఆర్ సవాల్
- రాహుల్ గాంధీ క్రోనీ క్యాపటలిజం, అవినీతి గురించి మాట్లాడుతున్నారు
- కొందరు పారిశ్రామికవేత్తలు అధికారవర్గానికి దగ్గరగా ఉండి లక్షల కోట్లు కొల్లగొడుతున్నారు
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వందల కోట్ల రూపాయల కాంట్రాక్ట్‌ను తన సొంత బామ్మర్దికి అప్పగించారు





## దేశాన్ని ప్రపంచానికి డ్రోన్ హబ్‌గా మార్చడమే లక్ష్యం

- దేశాన్ని ప్రపంచానికి డ్రోన్ హబ్‌గా మార్చడం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టింది
- దేశం డ్రోన్ హబ్ మారడం భారత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది
- మేక్ ఇన్ ఇండియా, స్వావలంబన భారతదేశం కార్యక్రమానికి గణనీయంగా దోహదపడుతుంది
- 2029 నాటికి తాము రూ.50 వేల కోట్ల రక్షణ ఎగుమతుల లక్ష్యాన్ని చేరుకుంటామని ఆశిస్తున్నాం
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



## భూములను ఆక్రమిస్తున్న వక్ఫ్ బోర్డుకు ముకుతాడు

- కర్ణాటకలో గ్రామస్థుల ఆస్తులను వక్ఫ్ బోర్డు కబలిస్తోంది
- వక్ఫ్ బోర్డులో మార్పులను తాము వ్యతిరేకిస్తున్నట్టు జార్ఖాండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెబుతున్నారు
- జేఎంపీ-కాంగ్రెస్ లూటీ చేసిన సొమ్మును వెనక్కి రప్పిస్తాం
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా



## పేటెంట్ల నమోదులో భారత్ దూకుడు

- వరల్డ్ టాప్-6లోకి ఎంట్రీ
- వినూత్న ఆవిష్కరణలపై మేధో హక్కులు కోరుతూ దరఖాస్తులు
- 2023లో భారత్ లో 64,480 దరఖాస్తులు దాఖలు
- ఈ జాబితాలో చైనా నెంబర్ వన్

# ఇక దబిడి...దబిడే

## ఇచ్చిన హామిలేంటి.? అమలు చేసిందేంటి.?

- అధికార కాంగ్రెస్‌ను నిలదీసేందుకు..భారీ కార్యక్రమానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది
- వన్ ఇయర్ టైమ్ ఇవ్వాలనే ఆలోచనతో ఎక్కువగా దూకుడు ప్రదర్శించడం లేదు బీఆర్ఎస్ నేతలు
- ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు అయిపోతుంది
- వచ్చే నెల 7వ తేదీ నాటికి ఏడాది పూర్తి చేసుకుంటుంది




హైదరాబాద్

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అయిన సందర్భంగా.. పెద్ద ఎత్తున నిరసనకు రెడీ అవుతోంది. ఇచ్చిన హామిలేంటి.? అమలు చేసిందేంటి.? అంటూ అధికార కాంగ్రెస్‌ను నిలదీసేం దుకు.. భారీ కార్యక్రమానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అపోజిషన్ రోల్‌లో తగ్గడం లేదు బీఆర్ఎస్. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎక్స్‌పోజ్ చేస్తూనే ఉంది. అయితే వన్ ఇయర్ టైమ్ ఇవ్వాలనే ఆలోచనతో ఎక్కువగా దూకుడు ప్రదర్శిం చడం లేదు బీఆర్ఎస్ నేతలు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు అయిపోతుంది. వచ్చే నెల - మిగతా3లో



## రౌడీయిజం, గుండాయిజం చేస్తే..

# తాట తీస్తాం

- వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై జరిగిన దాడి ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని
- ఈ అమానుష కాండకు పాల్పడిన కుట్రదారులు ఎవరో విచారణ చేస్తున్నాం
- అన్ని విషయాలు త్వరలోనే బయటకు వస్తాయి
- ఏ అంశాన్ని రాజకీయం చేయాలనే ఆలోచన తమకు లేదు
- ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు

హైదరాబాద్

వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై దాడి ఘటన నేపథ్యంలో రౌడీయిజం, గుండాయిజంతో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తే ఊరుకునేది లేదని ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు హెచ్చరించారు. మంగళవారం సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద మంత్రి డి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై జరిగిన దాడి ఘటనను ప్రభుత్వం తీవ్రంగా - మిగతా3లో




## సోషల్ మీడియాలో పోస్టులు... సంచలనాలు

# తాడేపల్లి ప్యాలెస్ నుంచే గైడెన్స్

**విజయవాడ :** వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్ రెడ్డిని పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ కేసు వివరాలను డీఐజీ కోయా ప్రవీణ్ వివరిస్తూ...రాక్షస జాతి చెందిన వారే ఇటువంటి భాషను వాడతారన్నారు. చంద్రబాబు,పవన్, వారి కుటుంబ సభ్యులపై అత్యంత నీచమైన భాషలో పోస్టులు పెట్టారన్నారు.తాడేపల్లి కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకే వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్ రెడ్డి.. అసభ్యకర పోస్టులు పెట్టినట్లు కర్నూలు రేంజ్ డీఐటీ కోయా ప్రవీణ్ తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనిత, ఇతర నేతలపై అసభ్యకర పోస్టుల కేసులో నిందితును అరెస్టు చేసేందుకు పోలీస్ బృందాలు గాలింపు చర్యలు చేపడతున్నాయని డీఐటజీ కోయా ప్రవీణ్ తెలిపారు. చంద్రబాబు, పవన్, అనితపై అనుచిత పోస్టుల కేసులో వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్‌రెడ్డితోపాటు మరో ఇద్దరు నిందితులు సుబ్బారెడ్డి, ఉదయ్‌లను అరెస్టు చేశామన్నారు. వీరిని పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను డీఐజీ కోయా ప్రవీణ్, కడప ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మీడియాకు తెలిపారు.రాక్షస జాతికి చెందిన వ్యక్తుల తరహాలో చాలా అసహ్యమైన భాషలో చంద్రబాబు, లోకేశ్, పవన్ కుటుంబ సభ్యుల గురించి వర్రా రవీందర్ రెడ్డి పోస్టులు పెట్టారని పోలీసులు తెలిపారు. వర్రా రవీందర్ రెడ్డిని సోషల్ మీడియా అకౌంట్ నుంచి మూడు విధాలుగా పోస్టులు పెడుతున్నారు. వర్రా సొంతంగా కొన్ని పోస్టులు పెడితే..తాడేపల్లి కార్యాలయం నుంచి కొన్ని పోస్టులు, ఎంపీ అవినాష్ రెడ్డి పీవీ పంపిన కొన్ని పోస్టులు పెట్టారన్నారు. షర్మిల, వైఎస్ సునీతారెడ్డిపై పెట్టిన పోస్టులు అవినాష్ రెడ్డి పీఏ పంపినట్లు గుర్తించామన్నారు. అవినాష్ రెడ్డి పీఏ వాట్సాప్ నెంబర్ నుంచి వర్రా రవీందర్ రెడ్డికి ఈ పోస్టులు వచ్చాయన్నారు. అవినాష్ రెడ్డి చెబుతుంటే ఆయన పీఏ ఈ వివరాలు రాసుకుని...వర్రాకు పంపేవారని తెలిసిందన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాల్సి ఉందన్నారు. అలాగే వైఎస్ సునీతారెడ్డి హైదరాబాద్ లో ఫిర్యాదు చేశారని, ఆమె ఏపీలో ఫిర్యాదు చేస్తే ఈ విషయంపై మరింత దర్యాప్తు చేస్తామన్నారు."సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులపై నిందితులు వాడిన భాష చాలా అసభ్యకరంగా ఉంది. అరబ్ దేశాల్లో అయితే వీరికి తీవ్ర శిక్షలు ఉంటాయి. వర్రా రవీందర్ రెడ్డి గతంలో భారతి సిమెంట్స్‌లో పనిచేశాడు. ఈ కేసులో అరెస్టైన మరో ఇద్దరు కూడా వైసీపీ సోషల్ మీడియాలో పనిచేస్తున్నారు. డిజిటల్ కార్పొరేషన్ ఉద్యోగులను వైసీపీ అనుకూలంగా వాడుకుని ప్రత్యర్థులపై పోస్టులు పెట్టారని నిందితులు వాంగ్మూలం ఇచ్చారు. వీరిలో కొందరు జడ్జిలకు వ్యతిరేకంగా కూడా పోస్టులు పెట్టారు. ఇలాంటి వారిని 45 మందిని గుర్తించారం. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు పెట్టాం. నిందితులు రాక్షస జాతికి చెందిన వాళ్లలా పోస్టులు పెట్టారు. కుటుంబ సభ్యులు, పిల్లల గురించి అత్యంత నీచమైన భాషలో పోస్టులు పెట్టారు"- డీఐజీ కోయా ప్రవీణ్నిందితులకు 40 యూట్యూబ్ ఛానెళ్లు ఉన్నట్లు గుర్తించామని డీఐజీ ప్రవీణ్ తెలిపారు. నాయకుల ఫొటోలు మార్ఫింగ్ చేసి అనుచితంగా వీడియోలు, పోస్టులు పెట్టేవారన్నారు. వీరికి తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయం నుంచి మార్గనిర్దేశం చేసేవారన్నారు. తాడేపల్లిలోని పీవీఆర్ ఐకాన్ బిల్డింగ్ నుంచి వచ్చిన పోస్టులు వీరు సోషల్ మీడియాలో పెట్టేవారు. సభ్య సమాజం తలదించుకునేలా, చాలా అసభ్యకరమైన పోస్టులు పెట్టేవారన్నారు. మహిళలపై ఇలాంటి పోస్టులు పెట్టిన వారిని రాక్షసజాతికి చెందినవారిగా భావిస్తున్నామని డీఐజీ ప్రవీణ్ అన్నారు. పూర్వం రాక్షసులు మహర్షుల యాగాలను భగ్నం చేసేందుకు రక్తం వేసేవారని, అలాంటి రాక్షస జాతికి చెందిన వారు ఇప్పుడు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారన్నారు.



# రాష్ట్రంలో కొత్తగా 4 డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్

-మొదటిపేజీ తరువాయి

మెడికల్ హాల్స్, ఫార్మసీలలో మరింత విస్తృతంగా తనిఖీలు చేయాలని ఆయన సూచించారు. ఫార్మా సంస్థలు ఉన్న చోట అదనంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను నియమించాలన్నారు. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్లలో కంప్లైంట్ సెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం, డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎంఎస్ఐడీసీ) అధికారులతో వెంగళరావునగర్‌లోని డీసీఏ ఆఫీసులో మంత్రి రాజ నర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు.

**ఫిర్యాదు చేయొచ్చు..**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడిసిన్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ, ఆకస్మిక తనిఖీల కోసం స్టేట్ విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది 21,639 తనిఖీలు నిర్వహించి, 3416 సంస్థలపై(మెడికల్ షాప్స్, మానుఫాక్చరింగ్ యూనిట్స్) యాక్షన్ తీసుకున్నామని డీసీఏ అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ ఒక్కటే ఉందని, దీనివల్ల ఎక్కువ సాంపిల్స్‌ను టెస్ట్ చేయలేకపోతున్నామని అధికారులు మంత్రికి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో(1956) ప్రారంభమైన ఈ ల్యాబులో నెలకు గరిష్టంగా 400 సాంపిల్స్ మాత్రమే పరీక్షించగలుగుతున్నామని వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకూ 3255 సాంపిల్స్ మాత్రమే టెస్ట్ చేయగలిగామని తెలిపారు. 2014 నాటికి సుమారు 20 వేల మెడికల్ షాపులు ఉంటే, ఇప్పుడు 45 వేలకు పెరిగాయని..



కానీ, గత పదేండ్లలో కొత్తగా డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్ రాలేదని, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచలేదన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా కొత్త ల్యాబులను ఏర్పాటు చేస్తామని మంత్రి అధికారులకు తెలిపారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న ల్యాబ్ ఆధునీకరణ, కొత్తగా 4 ల్యాబుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

**నిబంధనలు పాటించని వారిపై కొరడా..**

మషల్కర్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం 71 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మాత్రమే ఉన్నారని, కనీసం 150(అడిషనల్‌గా ఇంకో 80 పోస్టులు) మంది అవసరం అని అధికారులు మంత్రికి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారితో చర్చించి అవసరమైనమేర పోస్టులు మంజూరు చేయిస్తామని మంత్రి తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను వారు పనిచేస్తున్న ఏరియాకే పరిమితం చేయొద్దని, ర్యాండమ్‌గా ఇతర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల పరిధిలోని సంస్థల్లో తనిఖీలకు పంపించాలని డీజీ కమలాసన్‌రెడ్డిని మంత్రి ఆదేశించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, డీఎంహెచ్‌వోలతో కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. మెడిసిన్ ధరలు, నాణ్యత విషయంలో నిబంధనలు ఉల్లఘించే హాస్పిటళ్ల సమాచారాన్ని డీఎంహెచ్‌వోలకు అందజేయాలని, ఆయా హాస్పిటళ్లపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. హాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్‌ను(మత్తును కలిగించే మెడిసిన్) విచ్చలవిడిగా అమ్ముతున్నవారిపై నిఘా పెట్టాలని మంత్రి సూచించారు.

**రోగులకు నాణ్యమైన మందులు..**

ప్రభుత్వ దవాఖాన్లకు పంపిణీ చేసే మెడిసిన్ కొనుగోలు విషయంలో టీజీఎంఎస్ఐడీసీకి అవసరమైన సహకారాన్ని డీసీఏ(డ్రగ్ కంట్రోల్ అథారిటీ) అందించాలని మంత్రి సూచించారు. టీజీఎంఎస్ఐడీసీకి మెడిసిన్ సప్లై చేసే సంస్థల మానుఫాక్చరింగ్ యూనిట్స్‌ను డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, ర్యాండమ్ గా మెడిసిన్ శాంపిల్స్ సేకరించి టెస్ట్ చేయాలని ఆదేశించారు. మెడిసిన్ ప్రొక్యూర్‌మెంట్‌కు ముందు తర్వాత కూడా ఈ ప్రక్రియ కొనసాగించాలన్నారు. నిబంధనలు పాటించకపోయినా, నాసిరకం మెడిసిన్ అని తేలినా, ఆయా సంస్థలను బ్లాక్‌లిస్టులో పెట్టాలని సూచించారు. టీజీఎంఎస్ఐడీసీ పరిధిలో ఉండే సెంట్రల్ మెడికల్ స్టోర్స్‌ను కూడా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, అక్కడ మెడిసిన్ సరియైన విధానంలో భద్రపరుస్తున్నారో, లేదో చెక్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన మెడిసిన్ అందించేలా డీసీఏ, టీజీఎంఎస్ఐడీసీ చర్యలు ఉండాలన్నారు. సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, డీసీఏ డీజీ విబి.కమలాసన్‌రెడ్డి, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్ సహదేవరావు, డీసీఏ జాయింట్ డైరెక్టర్ జి.రాందాన్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీయిజం, గుండాయిజం చేస్తే.. తాట తీస్తాం

-మొదటిపేజీ తరువాయి

పరిగణిస్తోందని తెలిపారు. ఈ దాడి చేసేందుకు 10 రోజుల ముందు నుండి ఎవరు ఎలా ప్లాన్ చేశారో త్వరలో బయట పెడుతామన్నారు.

**ఓ పథకం ప్రకారం దాడి..**

వికారాబాద్ జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని.. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి వెళ్లారని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అయితే పథకం ప్రకారం కొందరు అమాయక రైతులను రెచ్చగొట్టి ఈ దాడి చేయించారని మంత్రి ఆరోపించారు. ఈ ఘటనపై ప్రభుత్వం విచారణ ఇప్పటికే చేపట్టిందని తెలిపారు.

**బీఆర్ఎస్ నేతలపై ఫైర్..**

ఈ అమానుష కాండకు పాల్పడిన కుట్రదారులు ఎవరో విచారణ చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ప్రజాస్వామిక స్ఫూర్తితో ముందుకు వెళ్తుందని చెప్పారు. కానీ అధికారం పోయిందనే ఆక్రోశంతో తమ ప్రభుత్వం మంచి పని చేస్తున్న అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతల వ్యవహారశైలిని ఈ సందర్భంగా డి. శ్రీధర్ బాబు ఎండగట్టారు.

**అన్ని విషయాలు త్వరలోనే బయటకు వస్తాయి..**

రాష్ట్రాభివృద్ధి కోసం తాము వేసే ప్రతి అడుగులో ఇబ్బంది



పెట్టే ప్రయత్నం అయితే చేస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీల నాయకులపై ఆయన మండిపడ్డారు. జిల్లాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేద్దామంటే బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై దాడి ఘటన వెనుక ఎవరున్నారో, రాష్ట్రాభివృద్ధి కాకుండా చేయాలని ఎవరు చూస్తున్నారో అన్ని విషయాలు త్వరలోనే బయటపెడుతామన్నారు. అలాగే ఈ దాడి ఘటనలో ఎవరి వైఫల్యమున్నా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**వారసత్వంగా ఇచ్చిన కేసీఆర్..**

ఏ అంశాన్ని రాజకీయం చేయాలనే ఆలోచన తమకు లేదని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు బల్లగుద్ది మరి చెప్పారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ ఎందుకు వెళ్లారో తమకేం తెలుసునన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలు.. ఆ పార్టీకి ఏటీఎంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ ఆర్థిక సంక్షోభం సృష్టించారని.. దానిని తమకు వారసత్వంగా ఇచ్చారని ఆయన వ్యంగ్యంగా అన్నారు.

**అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం..**

జార?ండ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని మంత్రి శ్రీధర్ బాబు జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ ఉదయం మాట్లాడితే... బీజేపీ సాయంత్రం మాటాడుతుందంటూ ఎద్దేవా చేశారు. ఈ రెండు పార్టీలు ఒకటై కాంగ్రెస్ పార్టీపై దాడికి దిగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్‌లోని లగచర్లలో ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు చేస్తే.. పదివేల మందికి ఉపాధి కలుగు తుందన్నారు. అయితే ప్రజల పేరు చెప్పుకొని బీఆర్ఎస్ నేతలు తెగ బాధ పడుతున్నారంటూ ఆయన వ్యంగ్యంగా అన్నారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం..**

జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై మంత్రి డి. శ్రీధర్ బాబు స్పందించారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వారి సంక్షేమానికి తాము ప్రాధాన్యత ఇస్తామని ప్రకటించారు. ఇప్పటికే జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

# రేవంత్ నిన్ను వదలను..

**న్యూఢిల్లీ :** ఢిల్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అమృత్ పథకం అవినీతిపై కేంద్రానికి కేటీఆర్ ఫిర్యాదు చేశారు. మంగళవారం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మనోహర్ లాల్ కట్టర్‌ను కలిసిన కేటీఆర్.. ముఖ్యమంత్రిగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

**చర్యలు ఎందుకు తీసుకోరు..**

అనంతరం కేటీఆర్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... రాహుల్ గాంధీ క్రోనీ క్యాపటలిజం, అవినీతి గురించి మాట్లాడుతున్నారని.. కొందరు పారిశ్రామికవేత్తలు అధికారవర్గానికి దగ్గరగా ఉండి లక్షల కోట్లు కొల్లగొడుతున్నారని ఆరోపిస్తున్నారు... కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో సరిగ్గా ఇలాగే జరుగుతోందని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంలా మారిందని ప్రధాని అన్నారని చెప్పారు. అలాగే తెలంగాణలో (రాహుల్-రేవంత్) ట్యాక్స్ వసూలు చేస్తున్నారని కూడా ఆరోపించారన్నారు. "నేను ఆధారాలు తీసుకొచ్చి మీకు అందించాను. అయినా సరే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు" అని కేటీఆర్ ప్రశ్నించారు.

**ఇటు బావమర్దికి.. అటు అల్లుడు కోసం**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వందల కోట్ల రూపాయల కాంట్రాక్ట్‌ను తన సొంత బామ్మర్దికి అప్పగించారని.. రేవంత్ రెడ్డి తన సొంత బామ్మర్దికి అమృత్ పంచి, అల్లుడి కోసం కొడంగల్‌లో ఫార్మా కంపెనీ పెడుతున్నారని.. ప్రజల నుంచి తిరుగుబాటు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తెలంగాణలో ప్రజలను వంచించి ఎన్నికల హామీలు అమలు చేయకుండా మహారాష్ట్ర ఎన్నికల్లో రాహుల్ గాంధీ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ కు ఏటీఎం లాగా మారిందని స్వయంగా ప్రధాని ఆరోపించారని.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దీనిపై ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ కింద పొంగులేటి శ్రీనివాసరెడ్డికి 4 వేల కోట్ల పనులు కట్టబెడుతున్నారని... దీనిపై కూడా కేంద్రం విచారణ



జరపాలని డిమాండ్ చేశారు.

**హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతినేలా**

పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిబంధనలు ఉల్లంఘించినందుకు పదవిని కోల్పోవాల్సి వస్తుందన్నారు. మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దుల్లో కేంద్ర ఎన్నికల సంఘం మరిన్ని చెక్ పోస్టులు పెట్టాలని... తెలంగాణ నుంచి మహారాష్ట్ర ఎన్నికలకు డబ్బులు వెళుతున్నాయని ఆరోపించారు. బీజేపీ ఎంపీలు ఒక్కరు కూడా తెలంగాణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎందుకు నోరు విప్పడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డి అనుభవరాహిత్యం వల్ల తెలంగాణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు నాలుగు కార్పోరేషన్లుగా విభజించాలని చూస్తున్నారని కేటీఆర్ ఫైర్ అయ్యారు. కాగా.. అధికార దుర్వినియోగం, అవినీతి నిరోధక చట్టాలను ఉపయోగించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రిని కేటీఆర్ కోరారు. అర్హత లేకపోయినా సీఎం బావమరిది శోధా కంపెనీకి రూ. 1,137 కోట్ల పనులు అప్పగించారని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి ఫిర్యాదు చేశారు. రేవంత్ రెడ్డి తన బావమరిదికి కేటాయించిన పనులపై పారదర్శకంగా విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

అమృత్ పేరుతో బావమరిదికేమో అమృతం పంచి...కొడంగల్ వాసులకు మాత్రం విషం పంచుతాననంటే ప్రజలు తిరగబడ్డారు. మీ అల్లుడు గారి ఫార్మా కంపెనీ కోసం మీరు కొడంగల్ ను బలి పెట్టే పనిచేస్తున్నారు. అందుకే ప్రజలు తిరగబడ్డారు. రుణమాఫీ, రైతుబంధు, ఫించన్ల పెంపు, తులం బంగారానికి మాత్రం పైసలు లేవు. కానీ సిగ్గు లేకుండా మహారాష్ట్ర ఎన్నికల్లో రూ. 300 కోట్లు పెట్టి ప్రకటనలు ఇచ్చేందుకు పైసలు ఉన్నాయి. తెలంగాణ ప్రజల సొత్తు మీ అబ్బ సొత్తు, మీ రాహుల్ గాంధీ సొత్తు అన్నట్లు...చేయని పనులను చేసినట్లు ప్రకటనలు ఇచ్చుకున్నారు. రాహుల్ గాంధీయేమో తెలంగాణలో మహిళలకు రూ. 2500 ఇస్తున్నామంటున్నారు. ఒక్క మహిళకైనా రూ. 2500 ఇచ్చినట్లు రాహుల్ గాంధీ నిరూపిస్తారా? మహారాష్ట్ర ఎన్నికల్లో గెలిచేందుకు తెలంగాణలో చేయని పనులు చేస్తున్నామని అబద్దాల మీద అబద్దాలు చెబుతున్నారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ మాట్లాడితే క్రోనీ క్యాపిటలిజం గురించి మాట్లాడాతారు. కానీ తెలంగాణలో ఆయన పార్టీ ముఖ్యమంత్రే పెద్ద ఎత్తున ప్రాజెక్ట్ లను క్రోని క్యాపిటలిజం చేస్తూ తన వారికి అప్పగిస్తున్నారు. నెల రోజుల క్రితమే అమృత్ టెండర్లకు సంబంధించి తెలంగాణలో జరిగిన స్కామ్ కు సంబంధించి వివరాలతో కేంద్ర మంత్రికి లెటర్ రాయటం జరిగింది. అమృత్ స్కీం లో భాగంగా తెలంగాణలో దాదాపు రూ. 8,888 కోట్ల పనులకు టెండర్లను పిలిచారు. దీనికి సంబంధించి రాహుల్ గాంధీ, అదే విధంగా బీజేపీ నేతలకు ప్రశ్నించేందుకు ఢిల్లీకి వచ్చాను. బీజేపీ నేతలు మాట్లాడితే క్రోనీ క్యాపిటలిజం అని అంటుంటారు. మరి దీనిపై ఏం చర్యలు తీసుకుంటారు. ఈ స్కామ్ కు సంబంధించిన పూర్తి వివరాలతో నేను కేంద్రమంత్రికి నిన్న వివరాలను అందజేశాను. ఈ స్కామ్ కు సంబంధించి పూర్తి పారదర్శక విచారణ జరిపి అక్రమాలు జరిగితే వెంటనే టెండర్లను రద్దు చేయాలి. అవసరమైతే సీవీసీ గానీ ఇంకా ఏ సంస్థలతో విచారణ జరిపిస్తారో జరిపించండని అన్నారు.

## తెలంగాణ సీఎం వచ్చి అబద్ధాలు చెప్పాడు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు వచ్చి అబద్ధాలు చెప్పారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. ఈరోజు ముంబైలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కిషన్ రెడ్డి, ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ చెప్పిన మోసాలను వెల్లడించేందుకే తాను మహారాష్ట్రకు వచ్చానన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 99 శాతం హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని మండిపడ్డారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేదన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టిందన్నారు. యువత, రైతులు, మహిళలు, కార్మికులు, ఉద్యోగులు ఇలా అందరూ మోసపోయారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జోడీ తెలంగాణ ప్రజలను ఎలా మోసం చేశారో, అదే తరహాలో మహారాష్ట్రలో కూడా ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంగా మారాయని ఆరోపించారు. 'ఆర్ఆర్' ట్యాక్స్ పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణ నుంచి తెచ్చి మిగిలిన చోట్ల ఖర్చు పెడుతున్నారన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని, అప్పులు కట్టవద్దని చెప్పి... ఇప్పుడు వారిని మోసం చేశారని మండిపడ్డారు. ఒక్క ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేయలేదు... కానీ హైదరాబాద్‌లో మాత్రం మూసీ పేరుతో దశాబ్దాలుగా ఉంటున్న వారిని గెంటి వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ నేతలు మహారాష్ట్రకు వచ్చి అమలు చేశామని చెప్పడం విడ్డూరమన్నారు. గ్రూప్ పరీక్షల నోటిఫికేషన్ ఇస్తామని చెప్పి జాబ్ క్యాలెండర్ విడుదల చేశారని... కానీ ఒక్క నోటిఫికేషన్ రాలేదన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు సిద్ధపడిందని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ అభివృద్ధి చేసిందని నిరూపిస్తానంటే ముంబై ప్రెస్ క్లబ్ ఎదుట తాము చర్చకు సిద్ధమని సవాల్ చేశారు. పదేళ్ల పాటు తెలంగాణను బీఆర్ఎస్ లూటీ చేస్తే... ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోందన్నారు.

## పల్లెల్లో స్థానిక సందడి

-మొదటిపేజీ తరువాయి

వార్డులనుంచి అభ్యర్థులను బరిలో దింపేందుకు ప్రధానరాజకీయ పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. అదే విధంగా ఏ సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినా సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారయంత్రాంగం సైతం సిద్ధ మవుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.

**రిజర్వేషన్లపై ఉత్కంఠ.**

పంచాయతీ ఎన్నికలతోపాటు స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలను ప్రభుత్వం సంక్రాంతి పండుగ లోపు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీవల మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. దీంతో పాటు ప్రభుత్వం కులగణన సర్వే చేపడుతోంది. ఈ సర్వే ఆధారంగా బీసీ రిజర్వేషన్లు నిర్ణయించనుంది. ఈ ప్రక్రియ పూర్తికాగానే పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు చేపట్టనున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. దీంతో పంచాయతీ రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయి అన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**ప్రజల్లోకి ఆశావాహులు:**

త్వరలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే ఆశావాహులు ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకోసం ఆశావహులు ప్రజల్లోనే ఉంటూ గ్రామాల్లో చిన్నాచితక శుభ, అశుభ కార్యక్రమాలకు హాజరవుతూ ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా తాము పోటీల్లో ఉంటామనే సంకేతాలు ఇస్తున్నారు. కొన్నిచోట్ల ప్రజల్లో పేరున్న తాజామాజీలు మళ్లీ ప్రజల మధ్యే ఉంటుండగా మరికొన్ని చోట్ల అధికారపార్టీకి చెందిన నాయకులు ప్రభుత్వం తమదేని తాము ఉంటేనే పనులు అవుతాయని ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కోగ్రామంలో నలుగురైదుగురు ప్రయత్నాలు చేస్తున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో అదే పార్టీకి చెందిన సర్పంచ్ లే 90శాతం నెగ్గారు. ప్రస్తుతం కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉండడంతో ఈ సారి తమను ఆదరిస్తారని కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి.

## ఇక దబిడి...దబిడే

-మొదటిపేజీ తరువాయి



7వ తేదీ నాటికి ఏడాది పూర్తి చేసుకుంటుంది. అప్పటినుంచి దద్దరిల్లిపోవాల్సిందేనంటోంది బీఆర్ఎస్. అధికార పార్టీ వైఫల్యాలపై మరింత బలంగా పోరాడాలని ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. ఆందోళనలు, సభలు, సమావేశాలతో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్లాన్ చేస్తోంది. ఆరు గ్యారెంటీలు.. 420 హామిల కథేంటని ఇప్పటికే..అధికార పార్టీని కార్నర్ చేస్తోంది బీఆర్ఎస్. ఓవైపు కేటీఆర్..మరోవైపు హరీశ్‌రావు..పార్టీ ఎమ్మెల్యేలు ప్రెస్ మీట్లు పెడుతూ ఎప్పటికప్పుడు ప్రభుత్వ వైఫల్యాలపై గళం వినిపిస్తున్నారు. అయితే పూర్తిస్థాయి ఆందోళనలకు బీఆర్ఎస్ రెడీ అవుతోన్నట్లు తెలుస్తోంది. రుణమాఫీ, 4 వేల పెన్షన్, మహిళలకు నెలకు 2500, ఉద్యోగాల భర్తీపై గట్టిగనే పోరాడాలని ఫిక్స్ అయ్యారట. డిసెంబర్ 7నాటికి రేవంత్ సర్కార్ ఏర్పడి ఏడాది అవుతుందని అప్పటి నుంచి అసలు సీన్ ఏంటో చూపిస్తామంటున్నారు గులాబీ నేతలు. బాస్ కూడా రంగంలోకి దిగుతారని..అప్పుడు అధికార కాంగ్రెస్‌కు ఆందోళనల రుచేంటో చూపిస్తామంటున్నారు. ప్రజల సమస్యలపై ప్రజాక్షేత్రంలోనే ఉండేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది బీఆర్ఎస్. 11 నెలలుగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న గులాబీ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఓ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం. ఏడాది కాలంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ సంవత్సరికం పేరుతో సభ నిర్వహించాలన్న యోచనలో గులాబీ పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రత్యేకంగా పాటలు కూడా సిద్ధం చేయిస్తున్నట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక బృందం పాటల రూపకల్పనలో నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలు..వాటి అమలు, ప్రభుత్వం తీరును ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్లాన్ రెడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యమ సమయంలో మాదిరిగానే ఇప్పుడు కూడా సాంస్కృతిక బృందాలతో ప్రత్యేకంగా వీడియోలు రూపొందించే పనిలో గులాబీ నేతలు ఉన్నట్లు చెబుతున్నారు. షార్ట్ ఫిలిమ్స్ రూపొందించి ప్రభుత్వం ఏయే రంగాల్లో విఫలమైందో వివరించే ప్రయత్నం చేస్తున్నారట. బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం రంగం ఎలా ఉండే..ఇప్పుడెలా ఉంది.? ఐటీ పరిస్థితి ఏంటి.? ప్రభుత్వ పథకాల అమలు ఎలా ఉంది.? రియల్ ఎస్టేట్, కన్‌స్ట్రక్షన్ ఫీల్డ్‌లో ప్రభుత్వ వైఫల్యాలు ఎలా ఉన్నాయి..ఇలా అన్ని అంశాలు ప్రజలకు అర్థమయ్యేలా సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రచారం చేయబోతున్నారట. అందుకోసం ఇప్పటికే వ్యూహాలను సిద్ధం చేసి పెట్టినట్లు సమాచారం. రెండు విడతల బీఆర్ఎస్ పాలనను వివరిస్తూ? ప్రస్తుత ప్రభుత్వ విధానాలు ఎండగట్టే విధంగా కార్యాచరణను రెడీ చేసినట్లు చెబుతున్నారు. కాంగ్రెస్ వన్ ఇయర్ పాలనపై బిగ్ ప్రొటెస్ట్ చేపట్టి..ఆ తర్వాత మరింత దూకుడుగా వెళ్లాలని గులాబీ పార్టీ భావిస్తోంది.

# సకాలంలో ప్రభుత్వ భూముల సర్వే పూర్తి చేయాలి

**ప్రభుత్వ విప్ శాసన సభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**
**రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ..**
**ధాన్యం కొనుగోలు,ప్రభుత్వ భూముల సర్వే అంశాలపై అధికారులతో రివ్యూ నిర్వహించిన ప్రభుత్వ విప్ శాసన సభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్.**



**పెద్దపల్లి,నవంబర్12(సూర్యరేఖ)** ధర్మారం మండలంలో చేపట్టిన ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ అడ్లూరి శాసన సభ్యుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.మంగళవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ధర్మారం మండలంలోని ప్రభుత్వ భూముల సర్వే,ధాన్యం కొనుగోలు అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... ధర్మారం మండలంలోని భూమి లేని నిరుపేదలకు అసైన్మెంట్ భూమి పంపిణీ చేసే దిశగా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియను చేపట్టామని అన్నారు.ధర్మారం మండలంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ప్రభుత్వ విప్ తెలిపారు.ధర్మారం మండలం పరిధిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులకు మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు.రైతులకు ఎక్కడ ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని,రైస్ మిల్లుల వద్ద ధాన్యం కోత ఎక్కడ జరగడానికి వీలు లేదన్నారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యత ప్రమాణాలు పరిశీలించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు ఎప్పటికప్పుడు జరగాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు,గన్ని సంచులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,హమాలీల కొరత ఎక్కడ రాకుండా చుసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ)వేణు,డి.సి.ఓ.శ్రీమాల, ఏ.డి.సర్వే శ్రీనివాస్,ఆర్డీవో గంగయ్య, తహసీల్దార్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో స్థిరమైన వ్యవసాయ స్టార్టప్‌లను నిర్మించడం





**నార్మ్‌లో రెండు రోజుల జాతీయ సమావేశం**
**రాజేంద్రనగర్,నవంబర్12** భారతదేశంలో స్థిరమైన వ్యవసాయ ప్రారంభాలను నిర్మించడం అనే అంశంపై జాతీయ సమావేశాన్ని నిర్వహించడం శుభసూచికమని,ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ లోని నార్మ్ వేదికకావడం సంతోషకరమని నూజివీడు సీడ్స్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ ఎం.ప్రభాకర్ రావు అన్నారు.నార్మ్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ అయిన ఏఐడియాతో కలిసి నార్మ్ 2 రోజుల సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. 2000 ఎఫ్‌పీవోలు/రైతులు,వ్యవసాయ నిపుణులు,ప్రభుత్వ అధికారులు,బ్యాంకర్లు వంటి వారితో కనెక్ట్ కావడానికి ఒక ప్రధాన వేదికను అందించిందన్నారు. విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు, ఐసీఏఆర్ అధికారులు, విద్యార్థులు, పెట్టుబడి దారులుస్టార్టప్ లు,స్టార్టప్‌లోని ఇతర ప్రభావవంతమైన ఆటగాళ్ళు పర్యావరణ వ్యవస్థ,సంభావ్య వ్యాపార అవకాశా లను పెంపొందించడం, నెట్‌వర్కింగ్, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ ముఖ్య వాటాదారుల ఉత్పత్తి సమర్పణలపై విలువైన అంతర్దృష్టులు అన్నారు.వ్యవసాయ రంగంలో అద్భుతమైన అవకాశాలున్నాయన్నారు.స్టార్టప్‌లు సరసమైన, వినూత్న మైన,అవసరాల ఆధారిత పరిష్కారాలపై దృష్టి పెట్టాలన్నారు శానిటరీ, ఫైటోసానిటరీ చర్యలను అభివృద్ధి చేయడం వంటి రంగాలలో స్టార్టప్‌లకు విస్తారమైన అవకాశాలు, రైతులకు శిక్షణ ఇవ్వాల్సిన ఆకారం, పరిమాణం, రంగులో ఏకరీతిగా ఉండే విత్తనాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.సెంథిల్ వినాయగం, డాక్టర్ ఎన్ ఏ విజయ్ అవినాశిలింగం, ప్రభావవంతమైన ఆటగాళ్లతో కలిపి మొత్తం 500 మంది పాల్గొన్నారు.రెండు రోజుల సదస్సులో అప్ ఎకోసిస్టమ్ పాల్గొంది.

# పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి







**రాజేంద్రనగర్ సర్కిల్లో పారిశుద్ధ్యానికి ప్రత్యేక చొరవ..**
**వ్యాపార సముదాయాల నిర్వాహకులు డస్ట్ బిన్‌లను ఏర్పాటు చేయాలి..**
**సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్**
**రాజేంద్రనగర్,నవంబర్12** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి లో పారిశుద్ధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగు తుందని డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ వెల్లడించారు. మంగళవారం సర్కిల్ పరిధిలోని డెయిరీ ఫామ్ జంక్షన్ వద్ద పారిశుధ్య పనులను డీసీ పరిశీలించారు.ఈ సంద ర్భంగా కమిషనర్ కె.రవికుమార్ డస్ట్ బిన్ వేయకుండా పాన్ షాప్‌ని గుర్తించి,నిర్వాహకున్ని హెచ్చరించారు.డస్ట్ బిన్ ఏర్పాట్లు చేసే వరకు దుకాణానికి తాళం వేసి,క్రమం తప్పకుండా స్యాట్ ఆటో డ్రైవర్ ఈ వ్యాపార వాణిజ్యం లో టైఅప్ చేస్తారని తెలిపారు ఈ సందర్భంగా కె.రవికు మార్ మాట్లాడుతూ.. వ్యాపా ర సముదాయాల్లో డస్ట్ బిన్ లను తప్పనిసరిగా వినియో గించాలన్నారు. అడ్డగోలుగా ఎక్కడబడితే అక్కడ వ్యర్థాల ను వేస్తే కఠినంగా వ్యవహ రిస్తామని హెచ్చరించారు. పరిసరాల శుభ్రత ద్వారా ప్రజా రోగ్యం మెరుగు పడుతుందన్నారు.ఈ మేరకు వ్యాపార నిర్వాహకులు సహకరించాలని కోరారు.



## అదుపు తప్పి మహిళలపైకి దూసుకెళ్లిన కారు.. ఇద్దరు మృతి

**పెద్దపల్లిలో జిల్లా కేంద్రంలో కారు బీభత్సం**
**రోడ్డుపై నడిచి వెళ్తుండగా ప్రమాదం**



**పెద్దపల్లి,నవంబర్12(సూర్యరేఖ):** అదుపు తప్పి మహిళలపైకి ఓ కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. ఈ సంఘటన పెద్దపల్లి పట్టణ శివారులో చోటుచేసుకుంది.ఓవర్ స్పీడ్ తో కంట్రోల్ తప్పి కారు బీభత్సం సృష్టించింది. మంగళవారం తెల్లవారుజామున రోడ్డుపై నడిచి వెళ్తున్న మహిళలపై కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు స్పాట్లోనే మృతి చెందగా మరో మహిళ మహిళా పరిస్థితి సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పద్మను స్థానికులు గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నారు.మృతులు పెద్దపల్లి పట్టణం ఉదయ నగర్ కు చెందిన అమృత,భాగ్యగా పోలీసులు గుర్తించారు.వారి రాత్రి ఫంక్షన్ హాల్ పనికి వెళ్లినట్లుగా తెలిసింది.

## కేసుల నుంచి తప్పించుకొనేందుకేనా?

**హైదరాబాద్ :** లంగాణకు చెందిన మాజీ మంత్రి కేటీఆర్ ఢిల్లీ పర్యటనకు వెళ్లిన విషయం అందరికీ తెలిసిందే. అయితే హైదరాబాద్ ఫార్ములా వన్ కార్ రేసుకు సంబంధించి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కేటీఆర్, ఒక్కసారిగా ఢిల్లీ టూర్ కు వెళుతున్నట్లు ప్రకటించారు. ఢిల్లీ టూర్ కు వెళ్లిన కేసీఆర్, అక్కడ బీజేపీ నేతలను కలిశారు.ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఫిర్యాదు చేసేందుకు వెళ్లినట్లు కేటీఆర్ స్వయంగా ట్విట్టర్లో ప్రకటించారు. కానీ అసలు విషయం అది కాదని, ఇప్పటికే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కేటీఆర్, బీజేపీని ప్రసన్నం చేసుకునేందుకు ఢిల్లీ వెళ్లినట్లు ప్రభుత్వ విప్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అడ్డూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావని, ఏనాడు ప్రజా సమస్యలను పట్టించుకున్న పాపాన లేదన్నారు. నేడు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ప్రతి హామీని నెరవేరుస్తూ.. నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించి ప్రజాదరణ పొందుతుండగా, అది ఓర్వలేని బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారాలు సాగిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో జాబ్స్ నోటిఫికేషన్స్, ప్రభుత్వ పథకాలు పకడ్బందీగా అమలు చేస్తుండగా, ప్రజలకు మేలు జరగడం సహించలేని స్థితిలో బీఆర్ఎస్ ఉందన్నారు.ఢిల్లీ వెళ్లిన కేటీఆర్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకునేందుకు వెళ్లినట్లు విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అనేక అక్రమాలకు పాల్పడ్డారని, తనపై వచ్చిన అవినీతి ఆరోపణలను కప్పిపుచ్చుకునేందుకు, బీజేపీ పెద్దలతో ఒప్పందం కోసం ఢిల్లీకి వెళ్లినట్లు లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. కేటీఆర్ నిజాయితీపరుడైతే ఢిల్లీకి ఎందుకు వెళ్లారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కానీ ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్ నాయకుల అక్రమాలను తాము ప్రజల ముందు ఉంచుతామని, ఇప్పటికైనా ఆ పార్టీ నాయకులు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను మానుకోవాలని హితవు పలికారు.

## ఫామ్ హౌస్ కేసులో మలుపులు

**హైదరాబాద్ :** జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ కేసుపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. కొకైన్ డ్రగ్ పాజిటివ్ రావటంతో మోకిలా పీఎస్‌లో ఔఆఖఅ సెక్షన్ కింద కేసు మద్దూరి విజయ్‌పై కేసు నమోదు అయ్యింది. దీంతో కొద్దిరోజులపాటు పోలీసులు సైలెంట్ అయ్యారు.ఈ కేసులో నిందితుడిగా విజయ్ మద్దూరికి లుకౌట్ నోటీసులు జారీ చేశారు పోలీసులు. విదేశాలకు పారిపోయే అవకాశముందన్న సమాచారంతో విజయ్‌కు పోలీసులు లుక్ అవుట్ నోటీసులు ఇచ్చినట్టు తెలుస్తోంది.ఈ కేసులో విచారణ జరుగుతుండడంతో డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చేయన్న దానిపై అధికారులు ఫోకస్ చేశారు. ఇంతకీ డ్రగ్స్ ఎక్కడ తీసుకున్నాడు? ఆయన ఫోన్ విషయంలో పోలీసులను తప్పుదోవ పట్టించాడట. పట్టుబడిన రోజు తన ఫోన్ కాకుండా, మరో మహిళ ఫోన్‌ను పోలీసులకు అందజేశాడు. దీనిపై మరో కేసు నమోదు చేయడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం.విజయ్ ఎవరి ద్వారా డ్రగ్స్ తీసుకున్నాడనే దానిపై ఆరా తీస్తున్నారు. అరెస్ట్ కాకుండా ముందగా న్యాయస్థానాన్ని సంప్రదించాడు. విచారణకు సహకరించకుండా మరో దేశానికి వెళ్తాడనే సమాచారం పోలీసులకు వచ్చింది. విదేశీ మద్యం కొనుగోలు, డ్రగ్స్‌పై ఎవరి దగ్గర తీసుకున్నాడనేది తేలితే ఈ కేసు ముగింపు రావడం ఖాయమని అంటున్నారు.

## ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**వరంగల్ :** రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గొప్ప కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. బల్దియా పరిధిలోని 34 వ డివిజన్ లోని శివనగర్ రామాలయంలో బల్దియా సాధారణ (జనరల్) నిధులు రూ. 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మంత్రి సురేఖ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ? ప్రజాప్రతినిధులకు అధికారులు, ప్రజలు సహకరిస్తేనే అభివృద్ధి పనులు ముందుకు సాగుతాయని మంత్రి కొండా సురేఖ అన్నారు. నేటి వరకు ఆలయ అభివృద్ధికి ఆలయ కమిటీ ఎవరి నుంచి ఏమీ ఆశించకుండా సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మంత్రి ప్రశంసించారు. బల్దియా సాధారణ నిధులతో పాటు, దేవాలయం అభివృద్ధికి అవసరమైతే దేవాదాయ శాఖ నుంచి కూడా నిధులు అందిస్తామని మంత్రి సురేఖ హామీ ఇచ్చారు. స్థానిక మంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని మంత్రి భరోసానిచ్చారు.తాను దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టాక ప్రతీ దేవాలయం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని తెలిపారు. ప్రస్తుతం యాదగిరిగుట్ట దేవాలయం గోపురం స్వర్ణ తాపడం పనులు మొదలయ్యాయని, త్వరలో వేములవాడ దేవాలయ గోపురం స్వర్ణతాపడం పనులు మొదలు పెడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దేవాలయాల్లో కనీస వసతుల మీద దృష్టి పెట్టకపోవడంతో భక్తులు చాలా ఇబ్బందుల ఎదుర్కొన్నారని మంత్రి సురేఖ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న మహిళలకు ఉచిత బస్సు పథకంతో దేవాలయాలకు వెళ్ళే మహిళా భక్తులు సంఖ్య గణనీయంగా పెరిగిందని, ఆ మేరకు వసతుల కల్పనలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా చర్యలు చేపట్టామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో శివనగర్ రామాలయ్యాన్ని వైభవోపేతంగా తీర్చిదిద్దుతామని మంత్రి స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర శ్రీమతి గుండు సుధారాణి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, స్థానిక డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ పై దాడి.. ప్రభుత్వం సీరియస్

**హైదరాబాద్ :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడి ఘటన పై ప్రభుత్వం సీరియస్ అయింది. రిపోర్ట్ ఇవ్వాలని సీఎస్, డీజీపీ కి ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు దాడి ఘటన పై సీఎస్ శాంతికుమారి ఆరా తీశారు. కలెక్టర్ ప్రతీక్ జైన్ తో ఫోన్ లో మాట్లాడారు. ఘటన పై రిపోర్ట్ పంపాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. దుద్యాల మండలంలోని లగచర్లలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్, అధికారులపై రైతులు, గ్రామస్తులు దాడి చేశారు.

# వికారాబాద్ ఘటనలో నిందితులకు కఠిన శిక్ష విధించాలి





**వికారాబాద్ ఘటనపై నిరసన కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా రెవెన్యూ సిబ్బంది..**

**ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాస్**

**పెద్దపల్లి,నవంబర్12(సూర్యరేఖ)** రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యాన్ని కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా రెవెన్యూ సిబ్బంది వికారాబాద్ జిల్లాలో రెవెన్యూ సిబ్బంది, కలెక్టర్ పై జరిగిన దాడికి నిరసనగా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు రెవెన్యూ సిబ్బంది నిరసన కార్యక్రమంలో పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ... వికారాబాద్ ఘటన చాలా దురదృష్టకరమని, అధికారులపై దాడులు చేయడం ప్రజలకు రెవెన్యూ సిబ్బంది అనేక రకాలుగా అందించే సేవలను విస్మరిస్తూ,పూర్తి అవగాహన రాహిత్యంతో భౌతిక దాడులు దిగడం దుర్మార్గమని అన్నారు.దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షించాలని,రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యం కల్పించాలని, అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు. ట్రెస్సా అసోసియేట్ అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసే ఫార్మాసిటీ కోసం భూసేకరణ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్,కోడా ప్రత్యేక అధికారి,రెవెన్యూ సిబ్బందిపై గ్రామస్తులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని,ప్రజలతో నేరుగా సంబంధాలు ఉంటూ పని చేసే రెవెన్యూ సిబ్బందిపై దాడులు అవాంఛనీయమని అన్నారు.జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులపై దాడులు చేసిన వారిని గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని,వారిపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో భూసేకరణ కోసం వెళ్లే రెవెన్యూ సిబ్బందికి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.అనంతరం ట్రెస్సా జిల్లా కమిటీ తరఫున రెవెన్యూ సిబ్బంది డిమాండ్లను వివరిస్తూ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ట్రెస్సా అధ్యక్షులు వకీల్,పెద్దపల్లి జనరల్ సెక్రెటరీ మహేష్,పెద్ద ఎత్తున రెవెన్యూ సిబ్బంది,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా సమాచారం సేకరించండి

**సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్**



**రాజేంద్రనగర్,నవంబర్12** సమగ్ర కుటుంబ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ అన్నారు.మంగళవారం సర్కిల్ పరిధిలోని పలు కాలనీలలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే తీరును డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ అకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే నిర్వహిస్తున్న ఇంటికి వెళ్లి సర్వే ఫైలు పరిశీలన చేసి సిబ్బంది పనితీరును ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. సమగ్ర కుటుంబ సర్వే ఫారం లోని ప్రతి ప్రశ్నకు తప్పనిసరిగా సమాధానం ఉండాలని, పూర్తి అవగాహన చేసుకుని ఫారం నింపాలని ఎన్యుమరేటర్లకు సూచించారు.ఈ సందర్భంగా సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు.క్షేత్రస్థాయిలో తిరగడం జరుగుతుందని సర్వేలో ఏమైనా ప్రాబ్లం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,పట్టాదారు పాస్ పుస్తకం తదితర వివరాలను తమ వద్ద ఉంచుకొని సర్వే కోసం వచ్చే ఎన్యూమరేటర్లకు అందించి వివరాలను నమోదు చేయించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజల నుంచి వివరాలను సమగ్రంగా సేకరించి తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు.ఎలాంటి సందేహాలు ఉన్న చేసిన సర్వే వరకు పక్కాగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు.ఏవైనా ఇబ్బందులు ఉంటే సమాచారం అందించాలని వెంటనే అవసరమైన సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలియజేశారు.ప్రధాన ప్రశ్నలు 56,ఉపప్రశ్నలు 19 కలిపి మొత్తం 75 ప్రశ్నలతో కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. కుటుంబ సభ్యుల పేర్లతో పాటు అందరి ఫోన్ నంబర్లు, కులాలు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వేకి వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ కోరారు. సర్కిల్ పరిధిలో సమగ్ర కుటుంబ సర్వే ప్రశాంతంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా ఏఐటియుసి 2వ మహాసభలు







**బీడీ కార్మికుల సమస్యలపై ఏఐటియుసి అనునిత్యం పోరాడుతుంది..**

**బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు జీడి బాల్ లక్ష్మి**

**నిజాంపేట,నవంబర్12(సూర్యరేఖ)** మండల కేంద్రంలో మంగళవారం ఏఐటియుసి మెదక్ జిల్లా బీడీ కార్మిక సంఘం 2వ మహాసభలను జిల్లా ప్రధాన కార్యదర్శి సభాధ్యక్షులు అయ్యవారి లక్ష్మణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల విఫలమయ్యారన్నారు.బీడీ కార్మికుల కంపెనీలను తరలించే ప్రయత్నం మానుకొని.జీఎస్టీ వ్యవస్థను తగ్గించి బీడీ కార్మికుల ఆర్థిక అభివృద్ధికి సహకరించాలన్నారు.కార్మికులకు కార్మిక సంఘాలకు బీడీ కార్మికుల సమస్యల ఏఐటియుసి ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.అనంతరం బీడీ కార్మిక జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.జిల్లా కమిటీ అధ్యక్షురాలుగా జీడి బాల్ లక్ష్మి,ఉపాధ్యక్షులు సంతోష, ప్రధానకార్యదర్శి అయ్యవారి లక్ష్మణ్, సహాయ కార్యదర్శి అయ్యవారి విష్ణు, కోశాధికారి తిరునహరి భాగ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బీడీ కార్మికుల సమస్యలపై పోరాడుతామని జిల్లా అధ్యక్షురాలు జీడి బాల్ లక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి రాష్ట్ర నాయకులు యూసఫ్, యేసు రత్నం,కేశవులు, నందం,అక్కిరెడ్డి రాజిరెడ్డి,కిష్టాపురం లక్ష్మణ్,ముత్రం వెంకటరాజ్యం,తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు..

**ఇబ్రహీంపట్నం,నవంబర్12(సూర్యరేఖ)** యాచారం మండల విద్యుత్ సబ్ స్టేషన్ విద్యుత్ 11 కెవి మరమ్మత్తులు,చెట్ల కొమ్మలు తొలగించే కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ జంగయ్య తెలిపారు.మంతన్ గౌరెల్లీ,చౌదర్పల్లి,పిడర్, నల్లవెల్లి గ్రామాల రైతులు ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు గ్రామాలతోపాటు వ్యవసాయ పరిశ్రమలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.వినియోగదారులు సహకరించాలని కోరారు.




## బెల్లంపల్లిలో ఘనంగా లక్ష దీపోత్సవం..

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**



**బెల్లంపల్లి,నవంబర్ 12(సూర్యరేఖ)** బెల్లంపల్లి కార్తిక మాసాన్ని పురస్కరించుకుని లోక కల్యాణార్థం బెల్లంపల్లి ఏఎంసీ క్రీడా మైదానంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి లక్ష దీపోత్సవ సహిత లక్ష పుష్పార్చన కన్నుల పండువగా నిర్వహించారు.వినోద్ ఆయన సతీమణి రమ్య,కూతురు వర్ష పూజల్లో పాల్గొన్నారు. ప్రముఖ ప్రవచన కర్త డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రీ ప్రవచనాలు చేశారు. చిన్నారుల శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్, పోలీస్ అధికారులు,మున్సిపల్ చైర్పర్సన్ శ్వేత, మాజీ చైర్పర్సన్ స్వరూప,రమేష్ దంపతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధే ప్రజాప్రభుత్వ ధ్యేయం..

**ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి**



**బెల్లంపల్లి,నవంబర్12(సూర్యరేఖ)** తాండూర్ మండలం బోయపల్లి గ్రామంలోని పెద్దచెరువులో అధికారులతో కలిసి 9 వేయిల చేప పిల్లలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి వదిలారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు.నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని,చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు,పోలీస్ అధికారులు, ఏసిపి రవికుమార్, మత్స్యశాఖ అధికారులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలకు ఎంపీకి ఆహ్వానం..



**చేగుంట,నవంబర్12(సూర్యరేఖ)** పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి 18 వరకు చేగుంటలోని మోడల్ స్కూల్ లో జరిగే అండర్ 14 బాల బాలికల రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు సిద్దిపేటలోని కలెక్టర్ కార్యాలయంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావుకి ఆహ్వాన పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి,టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.అల్లి నరేష్,తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్,వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అందని ద్రాక్షల కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు..

**ఎమ్మార్పీఎస్ నాయకుడు పుర్ర మహేష్**



**కొల్చారం,నవంబర్12(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దగ్గరికి అవుతున్న,ప్రభుత్వ పథకాలు అందని ద్రాక్షల తయారయ్యాయని పుర్ర మహేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలు,రైతు భరోసా, రూ.4వేలు పింఛన్లు,ఇందిరమ్మ ఇండ్లు,కళ్యాణ లక్ష్మి తులం బంగారం, మహిళలకు రూ.2500 లు, అంబేద్కర్ అభయహస్తం,ఇలాంటి పథకాలు అమలు అవడంలో ప్రజలకు మొండిచేయి చూపిస్తుందని వారు ఎద్దేవా చేశారు. వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు రూ.4 వేలు పింఛన్లు ఇస్తామని చెప్పిందో ఆ డబ్బులని రుణమాఫీకి మళ్లిస్తుందన్నారు.ప్రతి సన్నారకం వడ్ల కూడా 500 బోనస్ ఇవ్వాలని తెలిపారు.సంవత్సరం దగ్గరికి అవుతున్నప్పటికీ హామీలు అమలు చేయడంలో, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉండడంతో ప్రజలు విసిగించుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా చెప్పిన హామీలన్నీ అమలు పరచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బాసర ఐఐఐటిలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలి




**విద్యార్థి నాయకులపై దాడి చేసిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి..**

**ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్**

**రామాయంపేట,నవంబర్12(సూర్యరేఖ)** నిర్మల్ బాసర ఐఐఐటిలో పీయూసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న స్వాతి ప్రియ హాస్టల్ గదిలో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని పరామర్శకు వెళితే విద్యార్థినికి న్యాయం చేయకుండా,న్యాయం కోసం వెళ్లిన ఏబీవీపీ నాయకులను అడ్డుకున్నారు. అంతేకాక యూనివర్సిటీ అధికారులు ప్రైవేట్ సిబ్బంది,సెక్యూరిటీలను పెట్టి కనీసం విద్యార్థులని చూడకుండా విచక్షణ రహితంగా దాడి చేయడం జరిగిందన్నారు. ఇలానే గతంలో కూడా ఒక విద్యార్థిని చనిపోతే ఇలానే ఏబీవీపీ విద్యార్థి నాయకులపై దాడి చేయించారు. ఇలా బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రాణాలు వారానికి ఒకటి పోయినా కనీసం పట్టించుకోకుండా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ప్రభుత్వం బాసర ట్రిపుల్ ఐటీలో జరుగుతున్న ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యతవహించి, విద్యార్థిని కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. అలాగే ఏబీవీపీ విద్యార్థి నాయకుల పై దాడి చేసిన సెక్యూరిటీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి,లేదంటే బాసర ట్రిపుల్ఐటీ విద్యార్థులకు న్యాయం జరిగేంతవరకు ఏబీవీపీ పోరాటం చేస్తూనే ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హరి సంయుక్త కార్యదర్శి అర్జున్ నవీన్,కార్యకర్తలు నరేందర్,దీక్షిత్, తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి హనుమాన్ బస్తీలో సమగ్ర ఇంటి సర్వే షురూ..




**బెల్లంపల్లి,నవంబర్12(సూర్యరేఖ).** బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీలోని 33 వార్డు కౌన్సిలర్ పోలు ఉమాదేవి ఆధ్వర్యంలో సామజిక,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,కుల సర్వే అట్టహసంగా మొదలైంది. కౌన్సిలర్ పోలు ఉమాదేవి సర్వే అధికారి కలిసి వార్డులో ప్రతి ఇల్లు తిరుగుతూ సర్వే సకాలంలో పూర్తి చేయడానికి ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పి అరుణ సర్వే అధికారులు, 33వ వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల..



**సిద్ధిపేట,నవంబర్12(సూర్యరేఖ)** సిద్ధిపేట జిల్లా కుకునూర్ పల్లి మండల కేంద్రంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ కుకునూర్పల్లి శాఖ సంస్థగత ఎన్నికల కార్యశాల కార్యక్రమం మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు దారం గురువారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కూడిక్యాల రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బీజేపీ పార్టీ బూత్ స్థాయిలో జరిగిన పార్టీ సభ్యత్వం కార్యక్రమం గురించి క్రియాశీలన సభ్యత్వాల గురించి వివరాలు తీసుకొని, త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి మండల గ్రామ స్థాయి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేసి మండలంలో అత్యధిక స్థానాలు కైవాసం చేసుకోనేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు గౌరారం కృష్ణ,మండల మహిళా మోర్చా అధ్యక్షులు తుడుం నాగ జ్యోతి,మండల నాయకులు సదానంద్ గౌడ్,కుర్రెల్లి నాగేంద్ర,నాగరాజు,నంద కిషోర్ శర్మ, హరి, ఈగ శ్రీను, రమేష్, నవీన్, చందు, అఖిల్, రాజయ్య,మండల నాయకులు, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేట మల్లెచెరువులో చేప పిల్లల విడుదల

**రాష్ట్రంలో మత్స్యకారులకు ప్రభుత్వ సౌకర్యాలు..**

**రామాయంపేట,నవంబర్12(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో మల్లె చెరువులో ముదిరాజ్ సంఘం నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో చేప పిల్లలు చెరువులో వదిలే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేప పిల్లలు వదలడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మత్స్యకారుల సంక్షేమానికి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో ప్రతి చెరువులో చేప పిల్లలు ఉచితంగా ఇచ్చి మత్స్యకారుల సంక్షేమానికి అన్ని విధాలుగా సహకరిస్తున్నారని పేర్కొన్నారు. మత్స్యకారుల అభివృద్ధి చెందాలనె ఉద్దేశంతోనే ఈ కార్యక్రమంలో ప్రతిసారి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పేర్కొన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర



కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, కౌన్సిలర్లు దేమే యాదగిరి,సుందర్ సింగ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్,కుమార్ సాగర్,ఎనిశెట్టి అశోక్ రేవెల్లి వినయ్ సాగర్,ముదిరాజ్ సంఘం నాయకులు అధ్యక్షులు దేవుని సర్వయ్య,పోచమ్మల సిద్ధిరాములు,ఉపాధ్యక్షులు రెడ్డబోయిన నరేష్,కోశాధికారి దేవుని నర్సింలు,ప్రధాన సలహాదారులు అక్కల మల్లేశం, భూమ రమేష్, బండి ఆనంద్,రొయ్యల కిషన్,భూమ కిషన్, పుట్టి స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

**నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి..**

**నందివనపర్తి గ్రామంలో జాబ్ మేళా**

**మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు**

**ఇబ్రహీంపట్నం,నవంబర్12(సూర్యరేఖ)** నందివనపర్తిలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. జాబ్ మేళాకు వందలమంది నిరుద్యోగులు హాజరుకాగా వివిధ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి హాజరైన యువతీ,యువకులకు ఉద్యోగాలు కల్పించాయి. మండల నిరుద్యోగ యువతి,యువకులు ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని యాచారం మండల మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని నందివనవర్తి గ్రామంలో ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో,మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వరుల అధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సంధర్భంగా రాచర్ల వేంకటేశ్వర్లు మాట్లాడుతూ.... నిరుద్యోగులకు ఇదోక సువర్ణ అవకాశమని అన్నారు. ప్రముఖ ఎలక్ట్రానిక్స్ మ్యాని ప్యాక్చలింగ్ కంపెని అధ్వర్యంలో జాబ్ మేళాను ఏర్పాటు చేశామని అన్నారు. ఎవరికి ఎలాంటి ప్రతిభ ఉందో,ఎంతవరకు



చదువకున్నారనే విషయాలపై కంపెని నిర్ధారణ చేసుకోని వారికి ఉద్యోగాలు ఇవ్వడం జరుగుంతదన్నారు. వారి స్కిల్ ప్రకారం వారికి ఉద్యోగం లభిస్తుందని అన్నారు. దాదాపు వందల మందికి పైగా జాబ్ మేళాలో పాల్గోన్నారన్నారు. ఈకార్యక్రమంలో బిఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మేన్ బిలకంటి శేఖర్ రెడ్డి,నాయకులు మూడేడ్ల వెంకట్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి గజ్జి రామకృష్ణ యాదవ్,మాజీ సర్పంచ్ సురేంధర్ రెడ్డి,వరికుప్పల సుధాకర్, పాండురంగారెడ్డి,చీర శేఖర్,నర్రేభాష, శ్రీశైలం, పోలమోని రామకృష్ణ యాదవ్,తెలగమళ్ళ ప్రశాంత్,నిరుద్యోగ యువతి, యువకులు పాల్గోన్నారు.

## మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమి విజయం ఖాయం

**మాజీ ఎంపీ బీబీ పాటిల్**



**కామారెడ్డి,నవంబర్12(సూర్యరేఖ)** మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయదుందుభి మోగిస్తుందని జహీరాబాద్ పార్లమెంట్ మాజీ సభ్యులు బిబి పాటిల్ అన్నారు. మంగళవారం నాందేడ్ జిల్లాల్లో భారతీయ జనతా పార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ..నరేంద్ర మోడీ నాయకత్వం కోసం యావత్ ప్రపంచం ఎదురు చూస్తుందని మోదీ చేపట్టిన సంస్కరణలు భారతదేశానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ గెలుపు ఎవరు ఆపారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో బిబి పాటిల్ తో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**వినియోగదారులు సహకరించాలి**

**విద్యుత్ ఏడీఈ సీతారాములు**



**ఇబ్రహీంపట్నం,నవంబర్12(సూర్యరేఖ)** విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏడీఈ సీతారాములు తెలిపారు. విద్యుత్ తీగలకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమంతో పాటు సబ్ స్టేషన్ మరమ్మతులు చేపడుతున్నందున ఇబ్రహీంపట్నం మండలంలోని ఖానాపూర్,గురునానక్ కాలేజ్, గురుకుల విద్యాపీఠ్,సెయింట్ కాలేజ్,జేభీ వెంచర్, ముకునూరు గ్రామ రైతులు, వ్యాపారులకు వినియోగదారలకు కరెంట్ సరఫరా నిలిపివేయ బడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగ దారులు గమనించి సహకరించాలని కోరారు.

## సైబర్ నేరాలు మూఢనమ్మకాలపై గ్రామస్తులకు అవగాహన..

**ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి...**




**నిజాంపేట,నవంబర్12(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రాత్రి సైబర్ నేరాలు,ఆన్లైన్ మోసాలు,మూఢనమ్మకాలు మద్యపానం మత్తు పదార్థాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగిందని ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలో మూఢనమ్మకాలు,సైబర్ నేరాలు,పోలీస్ కొత్త చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించామన్నారు. తల్లిదండ్రులు తమ తమ పిల్లలకు సెల్ ఫోన్లను అందించకుండా పిల్లల చదువుపై దృష్టి సారించేలాచూడాలన్నారు. సెల్ ఫోన్ల ద్వారా ఆన్లైన్ గేమ్ లో బెట్టింగ్ పాల్పడి యువత ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందని. పిల్లలకు సెల్ ఫోన్లు అందించకుండా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించకుండా హెల్మెట్సీటు బెల్టు ధరించి రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జైపాల్ రెడ్డి,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడ బ్రాహ్మణ చెరువులలో చేప పిల్లల విడుదల..



**నిజాంపేట,నవంబర్12(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో మంగళవారం బ్రాహ్మణ చెరువు,సోమాజి చెరువులలో 36,750 చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మత్స్యకారుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని,మత్స్యకారులకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసిందని మత్స్య శాఖ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమ లింగారెడ్డి,ఎఈఓ రాజు,మత్స్యశాఖ సిబ్బంది డేవిడ్ రాబర్ట్,మల్లేశం,జయరాజ్,చల్మేడ గ్రామ గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం..



**రాజేంద్రనగర్,నవంబర్ 12** శివరాంపల్లిలోని ప్రావిడెంట్ అపార్ట్మెంట్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చిట్టకొమ్మలను తొలగించడానికి సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ కుమార్ తెలిపారు. ఆదర్శనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఆదర్శనగర్,మంజుభార్,ఆరంఘర్,పిస్తాహౌస్,కింగ్స్ సరేన్య,లక్ష్మి నారాయణ విల్లాస్,మెట్రో కన్వెన్షన్, డ్రీమ్ వ్యాలీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అంతరాయం ఉంటుందని తెలిపారు.

# కల్యాణ లక్ష్మి పథకం పేదలకు వరం




**కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**బెల్లంపల్లి,నవంబర్ 12(సూర్యరేఖ)** పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు. 13వ వార్డు కౌన్సిలర్ టిపిసిసి ఓబీసీ, స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం బెల్లంపల్లిలోని 13వ వార్డు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ...కల్యాణలక్ష్మి పథకం పేద కుటుంబాలకు ఒక వరం లాంటిదని ఎమ్మెల్యే తెలిపారు.కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ముందున్న లక్ష్యమని తెలిపారు. పేద యువతుల వివాహాలకు కల్యాణ లక్ష్మి గొప్ప పథకంగా నిలుస్తోందన్నారు. మద్దెల అనూష గాంధీనగర్,ఉయ్యాల రవళి గంగారం నగర్ వేముల ప్రవళిక,లబ్ధిదారులు చెక్కులు తీసుకొని ప్రభుత్వానికి, ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు,తమకు అన్ని విధాలుగా ఆదుకుంటున్న 13వ వార్డు కౌన్సిలర్ కు ప్రత్యేకించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఓబిసి వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్,టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ సెక్రెటరీ నాతరి స్వామి,కాంగ్రెస్ నాయకులు పోలీస్ అధికారులు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.


# శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీలో వారం సంత మార్పు..





**రాజేంద్రనగర్,నవంబర్13** శివరాంపల్లి న్యూవీకర్ సెక్షన్ కాలనీ(శివాజీనగర్ ) లో వారం సంతను మార్చారు. కాలనీలో ప్రధాన రోడ్డు పై ఏర్పాటు చేసే కూరగాయల మార్కెట్ వల్ల స్థానిక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అందుకోసం ప్రతి మంగళవారం ఏర్పాటు చేసే మార్కెట్ ను తొలగించారు.ఈ సమస్య పై రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ కె.రవికుమార్, అత్తాపూర్ ఇన్స్పెక్టర్ వెంకట్ రాంరెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ పోలీసులకు స్థానిక ప్రజలు వినతి పత్రాలను అందజేశారు.మంగళవారం వారం సంత ఉండటం కాలనీల పెద్దలు,యువకులు పెద్ద ఎత్తున మార్కెట్ ఏర్పాటు చేసే స్థలం వద్ద టెంట్ వేసుకొని కూర్చొని వ్యాపారస్తులకు నచ్చజేప్పారు. మార్కెట్ ఏర్పాటు చేయటం వల్ల సమస్యను వివరించారు.మేము మార్కెట్ ఏర్పాటు చేస్తాం అంటూ, కొందరు వ్యాపారస్తులు కాలనీ వాసులతో వాగ్వాదానికి దిగడంతో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జీవన్ దాస్,సురేష్,ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు డి.రమేష్,పి. వెంకటేష్, డి.ఆంజనేయులు, టి.నర్సింహా, అమర్ నాథ్,కాలనీ పెద్దలు కుమార్, శ్రీనివాస్, నర్సింగ్ రావు, ఆనంద్, సంతోష్, మనోజ్, అశోక్ అత్తాపూర్ పోలీసులు వ్యాపారస్తులకు నచ్చజేప్పారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి వివరించారు.మార్కెట్ ఏర్పాటు చేయటం వల్ల విపరీతమైన చెత్త,చెదారం కుప్పలు తెప్పలుగా పేరుకుపోతుంది.దీనివల్ల దుర్వాసన,దోమల బెడదా వల్ల కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అదే విధంగా ఆరాధన స్కూల్ వద్ద చెత్త డంపింగ్ తో పాటు మార్కెట్ వల్ల విలువడే చెత్త తో మరింత సమస్య ఏర్పడుతుండటంతో కాలనీ వాసులు పెద్దలు ఐక్యతతో సమస్య పరిష్కారానికి కృషి చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అన్నం పెట్టే రైతన్నలకు ఆరుగాలం కష్టమేనా.?





**వరి కోతలు కోసి నెల పది రోజులు గడుస్తున్న..ఎక్కడి దాన్యం అక్కడనే.!**



**కొల్చారం,నవంబర్12 (సూర్యరేఖ)** హోరుగాలం కష్టపడి పండించిన రైతులకు కష్టాలు తప్పవా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి ధాన్యం కోసి నెల 10 రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు కూడా తూకం వేయకుండా ఏక్కడి రాశులు అక్కడనే ఉన్నాయని వివిధ గ్రామాల రైతులు వారి ఆవేద వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కష్టాలు తీరుతాయని తెలిసి నమ్మి ఓటేస్తే నట్టేట ముంచినట్టు అయితుందని అన్నారు. అధికారులు వస్తున్నారు..పోతున్నారు తప్ప.ధాన్యం కొనుగోలు కేంద్రం వేగవంతం చేసిన పాపాన పోలేదని వివిధ గ్రామాల రైతులు వాపోతున్నారు. ఒకవైపు లారీల కొరత ఉందని వివిధ గ్రామాల సొసైటీ చైర్మన్లు తెలుపుతున్నారన్నారు ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి లారీల కొరత తీర్చి రైతుల సమస్యలు తీర్చాలని వారన్నారు.రైతుల కష్టాలు తీర్చే వారు కరువయ్యారని కనీసం రాజకీయ నాయకులు కూడా రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.కొంతమంది రైతులు దళారులకు 1900 కే వరి ధాన్యాన్ని అమ్ముకుంటున్నా రు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాల కు లారీలు వచ్చేలా చూడాలని వివిధ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అనుమతులు లేకుండానే యథేచ్ఛగా తరలింపు

**ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి..**
**మూడు మట్టి టిప్పర్లను పట్టుకున్న పోలీసులు..**



**రామాయంపేట,నవంబర్12(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో జోరుగా మట్టి అక్రమ దందా జరుగుతున్నది. పొద్దంతా, రాత్రంతా ప్రభుత్వ భూములు,గుట్టల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టిని తరలించుకుపోతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు.పట్టణ పరిధిలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ భూముల నుంచి మట్టిని అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. దానిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయా గ్రామాల పరిధిలోని రెవెన్యూ పంచాయతీ కార్యదర్శులు మట్టి అక్రమ రవాణా జరుగుతున్న చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుడండంతో ప్రభుత్వ భూములు గుంతలుగా మారి చెడిపోతున్నాయి.కనీసం సొంత అవసరాలకు ట్రాక్టర్ తో తెచ్చుకోవడానికి కూడా అనుమతులు ఇవ్వని అధికారులు వందల ట్రాక్టర్లతో కొనసాగుతున్న మట్టి అధికారుల ముందు నుంచి వెళ్తున్న ఇప్పటివరకు కేసులు నమోదు కాలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఎలాంటి సమాచారం లేకపోవడంతో మట్టి దందాపై పోలీసులు కన్నెర్ర చేశారని ప్రజలు అంటున్నారు. కానీ ఇంతవరకు వాటి సమాచారం లేకపోవడం విశేషం..

## అంగన్వాడి చిన్నారులకు కుర్చీలు అందజేసిన అయిత పరంజ్యోతి..



**చేగుంట,నవంబర్12(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకుంటున్న చిన్నారులకు అయిత పరంజ్యోతి తన చిన్న కుమారుడు కార్తికేయ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా చిన్నారులు కుర్చీలు టేబుల్ అందజేశారు.ఈ సందర్భంగా అయిత పరంజ్యోతి వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ...చిన్నపిల్లలు వారి ఆనందం చిరునవ్వులే మనకు ఆశీర్వాదాలని, వారికోసం ఎంత చేసిన తక్కువేనని తెలిపారు.వడ్ల నవీన్ కుమార్ అయిత కార్తికేయ పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడి కేంద్రాల చదువుకున్న చిన్నారులకు కుర్చీలు ఇవ్వడం చాలా సంతోషమని అంగన్వాడి టీచర్లు అన్నారు.ఈ కార్యక్రమంలో అయిత పరంజ్యోతి, వడ్ల నవీన్ కుమార్,మాజీ ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి, సంధ్యారాణి,అంగన్వాడి టీచర్లు రేణుక,వాణి,సుగుణ,పద్మ,అమాలి సంఘం అధ్యక్షులు వెంకటేష్,ఎగ్గడీ శేఖర్, కార్తికేయ, బన్నీ, బంటి, రామలింగం, రఘురాములు, సిద్ధిరాములు, స్టాలిన్ (నర్సింలు), పండు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ..




**ముత్తారం,పెద్దపల్లి,నవంబర్12(సూర్యరేఖ)** ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామంలో ఇటీవల కాలంలో వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు.గ్రామానికి చెందిన గాధర్ల హరీష్,రామగిరి స్వామి,అల్లంల ఐలయ్యలు మరణించగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకోని సంతాపం వ్యక్తం చేశారు.వారి వెంట మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశ్ని రాజేశం,బోనగాని బల్లయ్య,రామ్ రాజయ్య,ఆకోజు అశోక్ చారి,తోడేటి శశి కుమార్,దామ మదన్,తుమ్మల సదయ్య,బొనగాని రమేష్,బర్ల రాజు,అనవేన తిరుపతి,దేశిని రవి,బైరీ రాజు,అడవి శ్రీరాంపూర్ యూత్ అధ్యక్షుడు వీరగోని అంజి,యూత్ నాయకులు సాదా స్వామి,కంచం సంతోష్,నీరటి పవన్ కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

**అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పరామర్శ..**

ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మారుపాక మధుకర్ కొద్దీ రోజుల క్రితం గుండె కు సంభందించి శస్త్ర చికిత్స చేసుకోగా, అలాగే గ్రామానికి చెందిన కుక్కల సాగర్ విద్యుత్ షాక్ కు గురై అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు.వారి వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే పై సందేహాలు వద్దు..





**కొల్చారం మండల కేంద్రంలో ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ పర్యవేక్షణను పరిశీలించిన..**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**కొల్చారం,నవంబర్12(సూర్యరేఖ)**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ కులగణన సర్వేపై సందేహాలు, అపోహలు అవసరం లేదని,ప్రజలు సర్వే ప్రక్రియలో భాగస్వాములై తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.మంగళవారం కొల్చారం మండల కేంద్రంలో కుటుంబ సర్వేను సంబంధిత మండల అభివృద్ధి అధికారి,మండల విద్యాశాఖ అధికారితో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి,పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు నిర్వహిస్తోన్న సర్వే తీరును పరిశీలించి,ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సరైన విధంగా కుటుంబాల సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని వెల్లడించారు.ప్రతి రోజూ సర్వే నివేదికలను సమర్పించాలని,రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని, కోడ్ ల వారీగా ప్రతి ఫార్మ్ ను క్షుణ్ణంగా, ఖచ్చితత్వంతో నమోదు చేయాలని వెల్లడించారు. సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని, సర్వే మెటీరియల్ భద్రతకు స్ట్రాంగ్ రూంలను ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణవేణి, ఎంఈఓ సత్యనారాయణ రాజు, పంచాయతీ కార్యదర్శి అంజయ్య, ఎన్యుమనేటర్లు అరుణ,తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో అభివృద్దే ధ్యేయం..





**ప్రణాళికాబద్ధంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ అభివృద్ధి..**
**తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,నవంబర్ 12** మైలార్ దేవ్ పల్లి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ లో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను శ్రీనివాస్ రెడ్డి సర్కిల్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి,వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రధానంగా పలుకాలనీలలో అంతర్గత మురుగునీటి కాలువల సమస్య ఉందని పరిష్కారానికి నిధులు కేటాయించబోతున్నట్లు తెలిపారు.అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... మెరుగైన మౌళిక వసతులను కల్పించడంతో పాటు డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నామని చెప్పారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను పూర్తి చేయాలని తోకల శ్రీనివాస్ రెడ్డి సూచించారు. బాలాజీ నగర్ లో రోడ్ల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడే వారిని గుర్తించి సీసీ రోడ్డుకు ప్రణాళికలు సిద్ధం చేసి మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ప్రజల అవసరాలు సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. డివిజన్ ప్రజలు ఎలాంటి సమస్య ఉన్న తనకు చెబితే పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు.డివిజన్ అభివృద్ధి లో ప్రజలు భాగస్వాములు కావాలని,ప్రతి ఒక్కరు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు అడికె జనార్దన్,ఏఈ నరసింహ మూర్తి,రాహుల్ రెడ్డి,హరీష్,తలారి చిన్న, పాండుయాదవ్, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**

**రాజేంద్రనగర్,నవంబర్12** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ శాస్త్రీపురం డివిజన్ పరిధిలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కార్మికుల సమావేశం రాఘవేంద్రకాలనీలో నిర్వహించారు.ఈ సమావేశానికి రాజేంద్రనగర్ మండల కార్యదర్శి టి.ఆనంద్ అధ్యక్షత వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వనంపల్లి జైపాల్ రెడ్డి కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, కార్మికులను పర్మినెంట్ చేసే అంతవరకు కనీస వేతనాలు రూ.26 వేలు అమలు చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా మున్సిపల్ కార్మికులకు ప్రతి నెల 1 వ తారీకు ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికులపై పని భారాన్ని తగ్గించాలని,బస్తీలు రోజు రోజుకు పెరుగుతున్నాయని, కాలనీలకు అనుగుణంగా కార్మికులను కూడా పెంచాలని అన్నారు.పారిశుద్ధ్య కార్మికులకు 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి రూ.5 లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ఇంట్లో వారికి ఒకరికి ఉద్యోగం అవకాశం కల్పించాలన్నారు. కార్మికులకు సంవత్సరానికి ఒక కిట్టు ఇస్తున్నారన్నారు.అవి దేనికి సరిపోవటం లేదని,ఆరు నెలలకు ఒకసారి కిట్టు ఇవ్వాలని అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు పెంచకుంటే డిసెంబర్ నెలలో పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్స్ జ్ఞానేశ్వర్, శ్రీకాంత్, అరుణ్, వెంకటేష్, విక్రమ్,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శాస్త్రీపురం డివిజన్ నూతన కౌన్సిల్ ఎన్నిక...శాస్త్రీపురం డివిజన్ నూతన కౌన్సిల్ ను మంగళవారం ఎన్నుకున్నారు.




కౌన్సిల్ నూతన అధ్యక్షులు రంజిత్,కార్యనిర్వాహక అధ్యక్షులు వేణు, ఉపాధ్యక్షులు అనిత, రూబేల్,లక్ష్మమ్మ,ప్రధాన కార్యదర్శి సి.శ్రీకాంత్, సహకార కార్యదర్శులు శంకరయ్య, నరేష్, శకుంతల,కోశాధికారి సునీత,కౌన్సిల్ సభ్యులు సత్యమ్మ, శంకరమ్మ, రాములమ్మ, సత్తయ్య, గిరి, బాలమణి అనిత, బుచ్చయ్య, సుశీల, జే.అనిత, దానియల్, మరో 6 మందిని కో ఆప్షన్ సభ్యులు నూతన కౌన్సిల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## గ్రూప్ 3 పరీక్షలకు పటిష్ట బందోబస్తు..

**అడిషనల్ డీసీపీ యస్.మల్లారెడ్డి**



**సిద్దిపేట,నవంబర్12(సూర్యరేఖ)** సిద్దిపేట అడిషనల్ డీసీపీ యస్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేట ఏసీబీ మధు వన్ టౌన్,టూ టౌన్,3 టౌన్,అధికారులతో కమిషనర్ కార్యాలయంలో గ్రూప్ 3 పరీక్షల నేపథ్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ...గ్రూప్-3 పరీక్షల సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట వన్ టౌన్,టూ టౌన్,3 టౌన్, సిద్దిపేట ఏసీపీతో పటిష్టమైన బందోబస్తు గురించి చర్చించడం జరిగిందని,రూట్ ఆఫీసర్స్,సెక్షన్ ఆఫీసర్లను సపరేట్గా కేటాయించడం జరుగుతుందన్నారు.పేపర్ ఎస్కార్ట్ గురించి సపరేట్ అధికారులను నియమించడం జరుగుతుందని, ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు.గ్రూప్-3 పరీక్షలు సిద్దిపేట పట్టణంలో 37 కేంద్రాలలో ఈనెల 17,18 తేదీలలో రెండు రోజులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బంధువుబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ గ్రూప్-3 నోడల్ అధికారి,సిద్దిపేట ఏసీపీ మధు,వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు,టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్,త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.


## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమయపాలన పాటించాలి..

**పెద్దపల్లి జిల్లా వైద్యాధికారి డా.అన్న ప్రసన్న**
**ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించిన డిఏంహెచ్ఓ.**



**ముత్తారం/పెద్దపల్లి,నవంబర్12(సూర్యరేఖ)** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించి మొదటగా ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించిన సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న ని శాలువాతో ఘనంగా సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం జిల్లా వైద్యాధికారి డాక్టర్ అన్న ప్రసన్న మాట్లాడుతూ... మండలం ఏలాంటి సమస్యలు రాకుండా సమర్ధవంతంగా వీధుల నిర్వర్తించాలని ఇక్కడ చేస్తున్న సేవలకు డాక్టర్ అమరేందర్ రావుని అభినందించారు. మండలంలోని గ్రామాలలో ఎలాంటి జ్వరాలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకొని ప్రజలకు మెరుగైన వైద్యం అందించి అందుబాటులో ఉండాలని తెలిపారు.ఫీల్డ్ స్టాఫ్ సరైన సమయపాలన పాటిస్తూ విధులకు హాజరై పేషెంట్లకు సేవలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సినిమా స్టైల్ లో జంట హత్యలు కామారెడ్డి జిల్లాలో సంచలనం



**కామారెడ్డి,నవంబర్12( సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో సినిమా స్టైల్ లో రెండు హత్యలు జరిగాయి. కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం బాన్సువాడ పట్టణంలో తీవ్ర కలకలం రేపుతోంది. బాన్సువాడ కల్కి చెరువు కట్టపై గుర్తు తెలియని మహిళ (50). దారుణంగా హత్య చేయగా మరోచోట బాన్సువాడ పట్టణంలోని సరస్వతి మందిరం సమీపంలోని నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో వాచ్మెన్ గా పనిచేస్తున్న వెంకటేష్(55) అనే వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. ఈ రెండు హత్యలు ఒకే రోజు రెండు వేరువేరు ప్రాంతాల్లో జరగడం జిల్లాల్లో కలకలం రేపింది. దీంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. కల్కి చెరువు వద్ద లభ్యమైన మహిళ మృతదేహంపై గాయాలు ఆనవాళ్లు స్థానికులను భయాందోళనలకు గురయ్యారు.మహిళను చేతులు కట్టేసి ముఖంపై నుదుటిపై,చెంపలపై ఎక్స్ ఆకారంలో కత్తితో లోతుగా గాట్లు పెట్టిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి.గుర్తు తెలియని వ్యక్తులు ఆ మహిళను అతి దారుణంగా హింసించి కత్తితో బలమైన గాయాలు చేసి చంపినట్లు తెలుస్తోంది.హత్యకు గురైన మహిళ యాచకురాలేమోనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఆమెను సంఘటన స్థలంలో హత్య చేశారా లేదంటే ఇతర ప్రాంతంలో హత్య చేసి మృతదేహాన్ని కల్కి చెరువు దగ్గరకు తెచ్చిపడేసారా అనే కోణంలో కూడా పోలీసులు విచారణ చేస్తున్నారు. మహిళా ముఖంపై ఉన్న కత్తి పోట్లు చూస్తే పలు అనుమానాలకు దారితీస్తుంది.మహిళను ఎవరైనా గుప్త నిధుల కోసం హత్య చేశారేమోనని అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. స్థానికులను ఈ హత్య తీవ్ర భయాందోళనలకు గురిచేస్తుంది.కొత్తగా నిర్మాణం అవుతున్న భవనంలో వాచ్ మెన్గా పనిచేసే వెంకటేష్ను గొంతు కోసి హత్య చేశారు.సంఘటన స్థలంలో రక్తపు మరకలతో ప్లకార్డ్స్ కనిపించడంతో సంఘటన స్థలంలో హత్యకు ముందు గుర్తు తెలియని వ్యక్తులు పేకాట ఆడి ఉంటారని,వారే వాచ్మెన్ హత్య చేసి ఉంటారేమో అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.వాచ్మెన్ గా పనిచేసే వ్యక్తిని హత్య చేయాల్సినంత అవసరం ఎవరికి ఉంటుందనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఒకేరోజు జరిగిన ఈ రెండు హత్యలు కామారెడ్డి జిల్లాలో సంచలనం సృష్టించాయి.ఈ రెండు హత్యలు పోలీసులకు సవాల్ గా మారాయి.హత్యకు గల కారణాలు హత్య చేసిన వ్యక్తులు ఎవరని విషయాలు పోలీసుల దర్యాప్తులతో బయటపడే అవకాశాలున్నాయి.ఏది ఏమైనా సినిమా స్టైల్ లో హత్యలు జరగడం కామారెడ్డి జిల్లాలో కలకలం రేపింది.

# రైతు కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం




**వడ్లు తరుగు లేకుండా కొనుగోలు చేస్తాం**

**సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్**

**పాలకుర్తి మండలం గుంటూరుపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్**

**రామగుండం/పెద్దపల్లి,నవంబర్12(సూర్యరేఖ)** రైతుల కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు.మంగళవారం పాలకుర్తి మండలం గుంటూరుపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు.సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తామని రైతులు భరోసాగా ఉండాలని తెలిపారు.దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు,వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని,ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు.నిబంధనల మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. 1010,64,118 రకాలు యాసంగికి అనుకూలమన్నారు.రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని,ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సమాఖ్య సంఘం నిర్వహకులు,మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు, కాంగ్రెస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి




**సర్వే పనుల పర్యవేక్షణలో ఆర్డీవో**

**రామాయంపేట,నవంబర్12(సూర్య రేఖ)**సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వం విధించిన గడువు లోపు పూర్తి చేయని వారికి ప్రభుత్వం తీసుకునే చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆర్ డి ఓ రమాదేవి అన్నారు.మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోనీ పదవ వార్డు,11వ వార్డు,రెండోవ వార్డుల్లో పర్యటించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ రమాదేవి మాట్లాడుతూ. సమగ్ర కుటుంబ సర్వే నమోదుపై ఇక నుంచి ప్రభుత్వ సమయం విధించిన గడువు లోపు పూర్తి చేయని వారికి ప్రభుత్వం తీసుకోనే చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆమె తెలిపారు.సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా రామాయంపేట మున్సిపాలిటీలో ఆమె సమగ్ర కుటుంబ ఇంటింటికి సర్వేను ఆమె పర్యవేక్షించారు.సర్వే చేస్తున్న అధికారులకు ఉపాధ్యాయులకు ప్రజలు సహకరించాలని ఆమె పేర్కొన్నారు. సర్వే అధికారులు ఏ విధంగా చేస్తున్నారని ప్రజను అడిగి వివరాలు తెలుసుకుందామని ఆమె తెలిపారు.రామాయంపేట మండలంలో అన్ని గ్రామాలలో సమగ్ర కుటుంబ ఇంటింటికి సర్వేను అధికారులు,ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సక్రమంగా ప్రజల నుండి వివరాలు సేకరించి సర్వేను పూర్తి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ రజినీకుమారి, మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్ మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఎంఈఓ శ్రీనివాస్ ఆర్ఐ గౌసోద్దీన్, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యం









**డిసెంబర్ నుంచి ప్రభుత్వంపై తిరుగుబాటు యాత్ర**

**బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి**

**మంథని/పెద్దపల్లి,నవంబర్12(సూర్యరేఖ)** అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గద్దెనెక్కిందని బీజేపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు.మంథనిలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన బీజేపీ పెద్దపల్లి జిల్లా స్థాయి సంస్థాగత ఎన్నికల కార్యశాల సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంస్థగత ఎన్నికల పెద్దపల్లి జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ అయ్యన్నగారి భూమయ్య పాల్గొని మాట్లాడారు.ప్రతి పోలింగ్ బూత్ లో ఎన్నికల ద్వారా పోలింగ్ బూత్ కమిటీలను బూత్ అధ్యక్షుల ద్వారా మండల అధ్యక్షులను వారి ద్వారా జిల్లా అధ్యక్షులను ఎన్నుకునే ప్రక్రియ బీజేపీ పార్టీలో కొనసాగుతూ వస్తుందని అదే విధంగా ఇప్పుడు కూడా ఎన్నికలు నిర్వహించనున్నామని పార్టీ పటిష్టత కోసం బూత్ స్థాయిలో నిర్మాణం అయినప్పుడే స్థానిక సంస్థల ఎన్నికలు మొదలుకొని పార్లమెంట్ వరకు పార్టీ పరిపుష్టత సాధిస్తుందని,అందుకే ప్రతి కార్యకర్త సంస్థగత ప్రక్రియలో భాగస్వామ్యులు కావాలని తెలియజేశారు.పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఆచరణకు నోచుకోని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని వాటిని ఎండగడుతూ డిసెంబర్ మొదటి వారంలో ప్రజా సమస్యలపై అసెంబ్లీ వారీగా యాత్రలు నిర్వహించనున్నమని,గత పాలకుల పరిపాలనకు కాంగ్రెస్ పరిపాలనకు తేడా ఏమీలేదని పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టుగా ఈ రాష్ట్ర ప్రజల పరిస్థితి తయారైందని ప్రజాభీష్టం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు యాత్రలు చేపట్టనున్నమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా సభ్యత్వ నమోదు అధికారి పోచం,జిల్లా ఎన్నికల సహాయాదికారి క్యాతం వెంకటరమణ,పోల్సని సంపత్ రావు,రామగుండం అసెంబ్లీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి,మెర్గు హనుమంత్ గౌడ్,మచ్చగిరి రాము,స్టేట్ కౌన్సిల్ సభ్యులు కొండపాక సత్యప్రకాష్,ఆదిరెడ్డి,మోహన రావు,నాంపల్లి రమేష్ మండల అధ్యక్షులు,ఇంచార్జ్లు,నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ యోగా నిర్వహించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి..

**బీజేపీ నాయకులు వై.శ్రీధర్**



**రాజేంద్రనగర్,నవంబర్12**ప్రతి ఒక్కరూ యోగా నిర్వహించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు.రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శర్మాజి యోగ సెంటర్ లో ప్రతీ రోజు ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు ఉచితంగా యోగ నేర్పిస్తున్న సోదరి మనిదీప్ కౌర్ జన్మదినం సందర్భంగా వారికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి రోజు ఉదయం ఒక గంట సేపు యోగ చేయటం వలన మన ఆరోగ్యం చాలా బాగుంటుందని వారు తెలిపారు.ఆరోగ్యమే మహాభాగ్యము ముఖ్యంగా స్త్రీలకు ఎక్కువ ఆరోగ్య సమస్యలు ఉంటాయని,అవి కేవలము యోగ వలన సాధ్యమని తెలిపారు.ఇంట్లో ఉంటూ పని చేయడం వల్ల వారికి వ్యాయామం అవసరం ఆసనాలు,ప్రాణాయామం ద్వారా శరీరానికి మనసుకు ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజశేఖర్ రెడ్డి,దాష్మంత్ రెడ్డి,అశిష్,సాహు నరేందర్ రెడ్డి,బాల్ రెడ్డి,అశోక్,పటేల్,బల్జీత్ కౌర్,శివ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు

**కొల్చారం ఎస్ఐ మహ్మద్ గౌస్**



**కొల్చారం,నవంబర్12(సూర్య రేఖ)** రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని కొల్చారం ఎస్ఐ మహ్మద్ గౌస్ అన్నారు.మెదక్ జిల్లా కొల్చారం మండలం రాంపూర్ హైవే పక్కన ఉన్న ముండ్ల పొదలను,రాంపూర్ లో కంకర మిషన్ నుంచి వచ్చే రోడ్డు మార్గాన ఉన్న చెట్లను ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి చెట్లను మంగళవారం జెసీపీ సహాయంతో తొలగించినట్లు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి చెట్టుకు పర్మిషన్ తీసుకున్నామని తెలిపారు.గతంలో అక్కడ ఎన్నో ప్రమాదాలు జరిగాయని,రోడ్డు ప్రమాదాలు జరగకుండా,అలాగే అక్కడ ప్రమాద సూచిక బోర్డు ఏర్పాటు చేస్తామని, ముందు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మహమ్మద్ గౌస్ తో పాటు కొల్చారం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


## రాజస్థాన్ లో ఎంటెక్ గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే

**ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహకరిస్తాం**



**బెల్లంపల్లి,నవంబర్12(సూర్యరేఖ)** రాజస్థాన్ రాష్ట్రంలో మన తెలంగాణ ముద్దుబిడ్డ గోల్డ్ మెడల్ సాధించడం చాలా ఆనందకరమని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు.బెల్లంపల్లి పట్టణం స్టేషన్ రోడ్డు కాలనీ 23 వ వార్డుకు చెందిన ఎక్స్ సింగరేణి ఉద్యోగి సయ్యద్,కుమారుడు సయ్యద్ హుస్సేన్ రాజస్థాన్ రాష్ట్రంలో రాష్ట్ర ఉత్తమ ఎంటెక్ మైనింగ్ ఇంజనీరింగ్ విద్యార్థిగా గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా,బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పిలిపించి విద్యార్థిని శాలువాతో సన్మానించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆయన మాట్లాడుతూ..ఉన్నతమైన చదువులు చదివి తల్లిదండ్రులకు బెల్లంపల్లి నియోజవర్గానికి,తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వం తరపున నీకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తప్పకుండా తమను సంప్రదిస్తే తగిన సహాయం చేస్తానని ఎమ్మెల్యే తెలపడంతో వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్,నాతరి స్వామి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ పై అవగాహన సదస్సు



**చేగుంట,నవంబర్12(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య,కులగణన సర్వే వివరాలను కంప్యూటర్లో ఏ విధంగా పొందుపరచాలో అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందని కంప్యూటర్ అధ్యాపకులు ప్రమోద్, లక్ష్మణ్ లు తెలిపారు.ఆన్ జాబ్ ట్రైనింగ్ లో భాగంగా మంగళవారం చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు కంప్యూటర్ పై అవగాహన కల్పించారు.

# గ్రాండ్‌గా కంగువ రిలీజ్

**కానీ హోం స్టేట్‌లో సూర్య అభిమానులకు నిరాశే..!**

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కాంపౌండ్ నుంచి వస్తోన్న పాన్ ఇండియా చిత్రం కంగువ శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో సూర్య 42వ సినిమాగా వస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్న కంగువ నవంబర్ 14న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళంతోపాటు వివిధ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. సూర్య టీం ఇప్పటికే ప్రమోషనల్ టూర్‌లో బిజీగా ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాటకలో ఫస్ట్ డే వేకువ జామునే 4 గంటల షోలు పడనున్నాయి. ఈ విషయంలో సూర్య అభిమానులు ఆనందంలో ఎగిరిగంతేస్తున్నప్పటికీ.. మరోవైపు హోం స్టేట్ తమిళనాడులో ఉన్న ఫ్యాన్స్ మాత్రం నిరాశలో మునిగిపోతున్నారు. దీనిక్కారణం తమిళనాడులో ప్రభుత్వం వేకువ జామున కంగువ స్పెషల్ షోలకు అనుమతివ్వడకపోవడమే. అయితే తమిళనాడులో స్క్రీనింగ్స్ ఉదయం 9 గంటల నుంచి మొదలు కానుంది. ఈ నేపథ్యంలో అదనపు షో వేసుకునేందుకు అవకాశమిచ్చిన తమిళనాడు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇది మేకర్స్‌కు గుడ్ న్యూస్ అయినప్పటికీ అభిమానులు మాత్రం ఉదయం పూట షోలు లేకపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని కోలీవుడ్ సర్కిల్ సమాచారం. స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కిస్తున్న కంగువ ఫ్రెంచ్, స్పానిష్, ఇంగ్లీష్ సహా ఎనిమిది భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీకి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.








# నితిన్ రాబిన్ హుడ్ టీజర్ వచ్చేస్తుంది

టాలీవుడ్ యాక్టర్ నితిన్ నటిస్తోన్న తాజా చిత్రం రాబిన్‌హుడ్ వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. చాలా రోజుల తర్వాత టీజర్ అప్‌డేట్‌ను షేర్ చేశారు మేకర్స్. భారతీయులంతా అతని సోదరసోదరీమణులు.. మీ సంపదను అతనితో పంచుకోవడానికి రెడీగా ఉండండి.. అంటూ రాబిన్ హుడ్ టీజర్‌ను నవంబర్ 14న 4:05 గంటలకు లాంచ్ చేస్తున్నాం. అడ్వెంచరస్ ఎంటర్‌టైన్‌మెంట్ వచ్చేస్తుంది.. అంటూ నితిన్ రెడ్ కలర్ హుడీ, బ్లాక్ మాస్క్‌తో ఉన్న స్టిల్ షేర్ చేశారు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. లేడీ బాస్ శ్రీలీల స్టైలిష్ అవతార్‌లో హ్యాండ్ బ్యాగ్ వేసుకుని విమానంలో నుంచి దిగుతున్న స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. నటకిరిటీ రాజేంద్రప్రసాద్ ఏజెంట్ జాన్ స్నోగా నటిస్తున్నాడు. వెన్నెల కిశోర్ కీ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్‌లో డబ్బు చాలా చెడ్డది.. రూపాయి రూపాయి నువ్వేం చేస్తావే అంటే అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల మధ్య చిచ్చు పెడతానంటది. అన్నట్టే చేసింది.. దేశమంత కుటుంబం నాది. ఆస్తులున్నోళ్లంతా నా అన్నదమ్ముళ్లు. ఆభరణాలు వేసుకున్నోళ్లంతా నా అక్కాచెల్లెళు .. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు.. అంటూ నితిన్ చెబుతున్న డైలాగ్స్ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి.

# గజపతిగా మంచు మనోజ్

**ట్రెండింగ్‌లో భైరవం మాసీ లుక్**

ఉగ్రం ఫేం విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న చిత్రం భైరవం నారా రోహిత్ బెల్లంకొండ శ్రీనివాస్, మంచు మనోజ్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇంటెన్సివ్‌గా సాగే పాత్రలు, కోసం సిద్ధంగా ఉండండి.. బ్లాస్టింగ్ అప్‌డేట్స్‌తో త్వరలో మీ ముందుకు రాబోతుందంటూ మేకర్స్ ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్ ఫస్ట్ లుక్ పోస్టర్లు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా మంచు మనోజ్ లుక్ కూడా షేర్ చేశారు. ఇందులో మనోజ్ గజపతిగా కనిపించబోతున్నాడు. మాస్ ఫీస్ట్‌లా మనోజ్ పాత్ర ఉండబోతుందని చెప్పకనే చెబుతున్నాడు డైరెక్టర్. భారీ వర్షంలో కారు, దాని పక్కనే గొడుగులు పట్టుకొస్తున్న జనాలు.. వాటి ముందు ఆవేశంగా వస్తున్న గజపతి లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. థ్రిల్లింగ్ యాక్షన్ ప్యాక్‌డ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో నారా రోహిత్ వరదగా కనిపించబోతున్నాడు. ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు.

# ప్రభాస్ పూరీ జగన్నాథ్ కాంబో రిపీట్



తెలుగు సినిమా ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది టాప్ డైరెక్టర్లలో ఒకడు పూరీ జగన్నాథ్ తన కెరీర్‌లో ఎంతో మంది యాక్టర్లకు బ్రేక్ అందించాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా డాషింగ్ డైరెక్టర్‌కు సంబంధించిన వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తుంది. పూరీ గ్లోబల్ స్టార్ ప్రభాస్‌తో మరోసారి పనిచేయబోతున్నాడన్న క్రేజీ అప్‌డేట్ ఇండస్ట్రీ సర్కిల్‌లో హల్ చల్ చేస్తుంది. అయితే ఈ ఇద్దరు ఏం సినిమా చేస్తున్నారనే కదా మీ డౌటు. స్పిరిట్ ప్రాజెక్ట్. అదేంటి అనుకుంటున్నారా..? మీరు చదివింది నిజమే. ఈ సినిమాకు పూరీ డైలాగ్స్ రాస్తున్నాడట. కాప్ డ్రామా నేపథ్యంలో వచ్చిన పోకిరి, టెంపర్ డైలాగ్స్ బాక్సాఫీస్‌ను ఏ స్థాయిలో షేక్ చేశాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మళ్లీ ఇదే జోనర్‌లో రాబోతున్న స్పిరిట్ సినిమా కోసం డైలాగ్స్ రాసే విషయమై డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ఇటీవలే పూరీని సంప్రదించగా.. గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్ సైడ్ టాక్. ఇదే నిజమైతే కాప్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న స్పిరిట్‌ను పూరీ డైలాగ్స్ మరో రేంజ్‌కు తీసుకెళ్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పటికే ప్రభాస్-పూరీ కాంబోలో వచ్చిన ఏక్ నిరంజన్, బుజ్జిగాడు సినిమాల్లోని డైలాగ్స్ ఎంత పాపులర్ అయ్యాయో తెలిసిందే. ఈ ఇద్దరి కాంబోలో వచ్చే డైలాగ్స్ ఎలా ఉండబోతున్నాయన్నది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది.



# 2026లో విజయ్ దేవరకొండ రవికిరణ్ కోలా సినిమా

టాలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ దేవరకొండ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. రాజావారు రాణిగారు ఫేం రవికిరణ్ కోలా దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఇప్పటికే లాంఛ్ చేసిన మోషన్ పోస్టర్‌లో 'నా చేతుల మీద ఉన్న రక్తం వాళ్ల చావుకు చిహ్నం కాదు.. వ్యక్తిగా నా పునర్జన్మకు సంకేతం' అని క్యాప్షన్ ఇచ్చారు. నెత్తురుతో నిండిన కత్తి, ఆ కత్తి పట్టిన చెయ్యితో.. 'కత్తి నాదే.. నెత్తురు నాదే.. యుద్ధం నాతోనే' అంటూ రాసిన ట్యాగ్‌లైన్స్ సినిమాపై అంచనాలు పెంచుతుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ఎప్పుడ మొదలవబోతుందనే దానిపై ఆసక్తికర వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ మూవీ చిత్రీకరణ 2026లో మొదలు కానుందని ఫిలిం నగర్ సర్కి సమాచారం. విజయ్ దేవరకొండ మరోవైపు గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో వీడీ 12 సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ షూటింగ్ దశలో ఉంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,